కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్: శుక్రవారం, 10 మే 2024
సంపుటి: 14, సంచిక: 35, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

భద్రకాళి ఆలయంలో...
## బ్రహ్మోత్సవాలు ప్రారంభం



02

## చిరంజీవికి పద్మ విభూషణ్

ఈ ఏడాది ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ

పురస్కారాలు అందజేసిన రాష్ట్రపతి



**న్యూఢిల్లీ మే 9(నిఘా న్యూస్):** మెగాస్టార్ చిరంజీవి దేశంలోని రెండో అత్యున్నత పురస్కారం పద్మ మిగతా2లో..



“ ఈ దేశంలో రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో 90శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే వచ్చాయి. దాంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు.

# సంవత్సరానికి లక్ష... నెలకు రూ.8500

## పేదలకు అండగా కుటుంబంలోని ఓ మహిళ ఖాతాలో జమ

రాజ్యాంగం రద్దు కోసం ప్రైవేటుకు ప్రోత్సాహం

రిజర్వేషన్లను రద్దు చేసేందుకు రంగం సిద్ధం

పదేళ్లలో విమానాశ్రయాలు పరిశ్రమలను విక్రయించారు

మోదీ పాలనలో రెండు శాతం ఉన్న బిలియనీర్ల చేతుల్లోకి దేశ సంపద

20 మంది బడా వ్యాపారుల కోసమే మోదీ పని చేస్తున్నారు

కోట్లాదిమంది యువతను నిరుద్యోగులను చేసిన మోదీ

నర్సాపూర్ సభలో రాహుల్ గాంధీ

**మెదక్ మే 9(నిఘా న్యూస్):** ఈ దేశంలో రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. దేశంలో 90శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజ్యాధికారం దక్కటం లేదు. విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు అన్నీ మనకు రాజ్యాంగం ద్వారానే వచ్చాయి. దాంతో పాటు రిజర్వేషన్లు కూడా రద్దు చేయాలని భాజపా, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన ప్రసంగించారు. గొప్ప మేధావులు ఏళ్ల తరబడి కృషి చేసి దేశానికి రాజ్యాంగం అందించారు. ఎంతో గొప్పదైన మన రాజ్యాంగాన్ని మారుస్తామని భాజపా నేతలు చెబుతున్నారని హెచ్చరించారు. రిజర్వేషన్లు రద్దు చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తున్నారు. క్రమంగా అన్నింటినీ ప్రైవేటు పరం చేసి రిజర్వేషన్లు రద్దు చేయాలనేది భాజపా ఆలోచన. మోదీ పదేళ్లలో విమానాశ్రయాలు, పోర్టులు, భారీ పరిశ్రమలు విక్రయించారు. భాజపా కుట్రలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతోంది. మోదీ పాలనలో కేవలం 2శాతం ఉన్న బిలియనీర్ల చేతిలోకి దేశ సంపద అంతా వెళ్తోంది. బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు మేం కృషి చేస్తున్నాం. దేశంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించేందుకు గొప్ప పథకాన్ని రూపొందించాం. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక.. నిరుపేదలందరితో ఒక జాబితా రూపొందిస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళ మిగతా2లో..



# రాహుల్‌వి పిల్ల చేష్టలు..

దేశంలో రాహుల్ మోడీ మధ్య పోటీ

తెలంగాణలో 10సీట్లకు పైగానే గెలుపు

భువనగిరి సభలో అమిత్ షా విమర్శలు



**భువనగిరి మే 9(నిఘా న్యూస్):** రాహుల్ పిల్ల చేష్టల గ్యారంటీలు మోదీ గ్యారంటీల మధ్య జరుగుతున్న ఎన్నికలివని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా తయారైందని, ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకట్లేదని ఎద్దేవా చేశారు. మోదీ ఏం చెబుతారో దానిని తప్పకుండా చేస్తారని, రాహుల్ ఇచ్చిన గ్యారంటీలు అమలయ్యే పరిస్థితి లేదని అన్నారు. భువనగిరిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ అమలు కాలేదు. వారికి ఏటా రూ.15 వేల ఆర్థిక సాయం ఇవ్వలేదు. వరి, గోధుమలకు రూ.500 బోనస్ అందించలేదు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను ఎన్నటికీ నెరవేర్చదు. ఆ పార్టీ 70 ఏళ్లుగా మిగతా2లో..

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్లు

నేడు నామినేషన్ల పరిశీలన

ఈనెల 27న ఎన్నిక



**వరంగల్ మే 9(నిఘా న్యూస్)** నల్గొండ ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు గురువారంతో నామినేషన్ల గడవు ముగిసింది. మే10 నుంచి నామినేషన్ల పరిశీలన ప్రారంభం అవుతుంది.13 వరకు ఉపసంహరణ గడువు ఉంది. మే 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా జూన్ 5న కౌంటింగ్ జరగనుంది. ఈ స్థానానికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి 2021 మార్చిలో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు పదవీకాలం ఉంది. అయితే గతేడాది మిగతా2లో..



## ఎన్నికల ప్రచారం... ప్రాథమిక హక్కు కాదు

రాజ్యాంగం కల్పించిన హక్కు కానేకాదు

కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఇడి అఫిడవిట్


**న్యూఢిల్లీ మే 9(నిఘా న్యూస్):** మద్యం కుంభకోణంకు సంబంధించి మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. ఆయన ఎన్నికల ప్రచారం చేసే హక్కు ప్రాథమికమైనది కాదని స్పష్టం మిగతా2లో..

మహిళలకు 20 వేల కోట్ల...
## వడ్డీ లేని రుణాలు

ఈసారి పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా

కేంద్రం బిచ్చమేస్తోందా కిషన్ రెడ్డి

డిప్యూటీ సీఎం భట్టి



**మధిర మే 9 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో 12 స్థానాల్లో బీఆర్ఎస్ గెలుస్తుందని కేసీఆర్ అంటున్నారని విజయం సాధించడం కాదు కనీసం డిపాజిట్లు కూడా దక్కవని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ గురువారం ఎర్రుపాలెం,మధిరలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి రోడ్డు షో నిర్వహించి, ప్రధాన కూడళ్లలో ప్రసంగించారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలను విస్మరించారని, కనీసం బాగోగులు కూడా పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు కర్ర చేతబట్టి కపట నాటకాలు ప్రదర్శిస్తూ బస్సు యాత్ర చేస్తున్నారని, మళ్లీ కర్రు కాల్చి వాత పెట్టాల్సిందేనని అన్నారు.ఆయన ఇంకా తానే సీఎం అనుకుంటున్నాడేమో.. నోరా డ్రైయినేజా? కేసీఆర్ ఫాం హౌస్ మత్తులో ఉండి ఇంకా తానే ముఖ్యమంత్రి అని భ్రమలో ఊగుతున్నాడని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. కపట ప్రేమతో ఖమ్మం వచ్చి ప్రజలతో మాయ మాటలు కలిపే కుట్ర చేస్తున్నాడని తెలిపారు. కేసీఆర్ మిగతా2లో..

ఎమోషనల్ డ్రామాతో... ప్రజలను
# ఫూల్స్ చేస్తున్న మోడీ

ఎమోషనల్ బ్లాక్ మెయిల్ తో దేశం సర్వనాశనం

దేశ ప్రజలకు 150 హామీలు ఇచ్చిన మోడీ

ఇప్పటివరకు ఒక్క హామీని నెరవేర్చలేదు

గోదావరి చుట్టూ జలధారలు నిర్మిస్తే మాయం చేశారు

ఎన్నికల తరవాత ఈ ప్రభుత్వం ఉంటుందో ఊడుతుందో

కరీంనగర్ ప్రచారంలో కెసిఆర్ విసుర్లు

**కరీంనగర్ మే 9(నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పినవన్నీ బూటకపు హామీలు అని అరచేతిలో వైకుంఠం చూపించారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేపట్టిన బస్సు యాత్రలో భాగంగా కరీంనగర్ మిగతా2లో..



మోడీని విమర్శించమని
## జగన్ రెడ్డికి చెప్పండి

ప్రధానిని విమర్శించే స్థాయి బొత్సకు లేదు

నవరత్నాల పేరుతో నవ మోసాలు చేస్తున్న జగన్

కురుపాం సభలో చంద్రబాబు

02





# ప్రత్యేక హోదాను అమ్ముకున్న బాబు

చంద్రబాబు బాగా ముదిరి పోయిన తొండ

రూ.14, 165 కోట్ల చెల్లింపులకు ఈసీ బ్రేక్ వేయించారు

రాయలసీమలో జగన్ సుడిగాలి ప్రచారం

**అనంతపురం మే 9(నిఘా న్యూస్):** చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. చంద్రబాబు బాగా ముదిరి పోయిన తొండ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న బీజేపీతో ఎలా జతకడతారని ప్రశ్నించారు. మరోవైపు మైనార్టీల ఓట్ల కోసం బాబు దొంగ ప్రేమ కురిపిస్తున్నాడని మండిపడ్డారు. ఆరునూరైనా ముస్లింలకు 4శాతం మిగతా2లో..

కాంగ్రెస్‌లో చేరిన...
## శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ

ఆమెకు తగిన ప్రాధాన్యత ఉంటుందన్న మంత్రి ఉత్తమ్

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుంది

02



# సంవత్సరానికి లక్ష... నెలకు రూ.8500



(మొదటిపేజీ తరువాయి)

పేరును ఎంపిక చేసుకుని వారి బ్యాంకు ఖాతాలో రూ.లక్ష డిపాజిట్ చేస్తాం. విద్య, వైద్యం తదితర కుటుంబ ఖర్చుల కోసం వారికి ప్రతి నెలా రూ.8,500 వారి ఖాతాలో జమ అవుతాయని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ క్రమంలో పూర్తి ఆధిపత్యం సాధించి బీజేపీ పార్టీ నేతలు రాజ్యాంగాన్ని మార్చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. అట్టడుగు వర్గాలకు రక్షణ రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగం రాయడం కంటే ముందు పేదలకు హక్కులు లేవని చెప్పారు. సామాన్యుల గొంతుక భారత రాజ్యాంగమని తెలిపారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఎంతో శ్రమించి రాశారని తెలిపారు. కాంగ్రెస్ లక్ష్యం ఒక్కటే రాజ్యాంగాన్ని రక్షించడమేనని చెప్పారు. ఖర్గే, రేవంత్, తాను రాజ్యాంగాన్ని కాపాడాటం కోసం శ్రమిస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికలు రెండు సిద్దాంతాల మధ్య జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పెట్టుబడి దారు వ్యవస్థను పెంచి పోశిస్తున్నారని చెప్పారు. 2 శాతం ఉన్న ధనవంతుల చేతిలో దేశ సంపద మొత్తం ఉందన్నారు. దేశంలో 20 మంది బడా వ్యాపారుల కోసమే మోదీ పనిచేస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు మార్చడం కోసమే సర్కార్ ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తుందని అన్నారు. దేశంలో బీజేపీ రాజ్యాంగాన్ని ఎత్తేయాలని చూస్తుంటే తాము 50శాతం పరిమితి ఎత్తివేయాలని చూస్తున్నామని అన్నారు. ఏ శక్తి రాజ్యాంగాన్ని మార్చలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కులగణన చేస్తామని తెలిపారు. ఒక చారిత్రాత్మకమైన నిర్ణయానికి తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు. దేశంలోని నిరుపేదలు ఎంత మంది ఉన్నారో వారందరి పేరు విరీద జాబితా తయారు చేయబడుతుందని అన్నారు.ప్రతి కుటుంబం నుంచి ఓ మహిళను ఎంపిక చేసి ఆమెకు రూ. లక్ష డిపాజిట్ చేస్తామని తెలిపారు. దేశంలోని ప్రతి మహిళ అకౌంట్ లో రూ. 8500 జమ చేయబడతాయని తెలిపారు. చదవు కోసం ఇంటి ఖర్చుల కోసం ఈ డబ్బు ఉపయోగపడుతుందని అన్నారు. ఒక్కదెబ్బతో దేశంలోని పేదరికాన్ని తరిమేసిన వాళ్లమౌతామని తెలిపారు. మోదీ కోట్ల మంది యువతను నిరుద్యోగులను చేశారని ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి టీం ప్రజల కోసం పనిచేస్తుం దని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అములు చేస్తామని చెప్పారు. పంద్రాగస్ట్ లోగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడిరచారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని కోరారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాంధీ ఘన విజయం సాధించారని, ఆమె ఎంపీగా ఉన్నప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నా రు. భెల్, ఇతర పరిశ్రమలు ఈ ప్రాంతానికి వచ్చాయన్నారు. గత 25 ఏళ్లుగా మెదక్ లోక్‌సభ స్థానం భారాస, భాజపా చేతిలో చిక్కి నలిగిపోయిందని వ్యాఖ్యానించారు. దుబ్బాక ప్రజలను మోసం చేసిన వ్యక్తే మళ్లీ మెదక్ భాజపా ఎంపీ అభ్యర్థిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఈ ప్రాంత రైతులపై అక్రమ కేసులు పెట్టి హింసించిన భారాస ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఓడిరచి కేసీఆర్, హరీశ్‌రావుకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్‌లో జరిగిన భారీ బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ఇన్ చార్జి దీప దాస్ మున్సి, మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. జనజాతర బహిరంగ సభ వేదికగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఓ రేంజ్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు

## రాహుల్ వి పిల్ల చేష్టలు..

(మొదటిపేజీ తరువాయి)

అయోధ్య విషయాన్ని పక్కన పెట్టిందని విమర్శించారు. నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ మధ్య జరుగుతున్న ఎన్నికలివి. కుటుంబ అభివృద్ధి%-% దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి మధ్య ఎన్నికలు. మూడు విడతల్లో ఇప్పటికే 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా మొత్తం 400 లోక్‌సభ స్థానాలు సాధిస్తాం. తెలంగాణలో గత ఎన్నికల్లో 4 లోక్‌సభ సీట్లు గెలిచాం. ఈసారి 10కి పైగా గెలుస్తాం. రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్కోర్‌తో దేశంలో 400 సీట్లకు మార్గం సుగమం అవుతుంది. అబద్దాలతో ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ యత్నిస్తోందని అన్నారు. మోదీ మళ్లీ వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని అవాస్తవాలు చెబుతున్నారు. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ల ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు నష్టం వాటిల్లుతుంది. వాటిని రద్దు చేసి మరింత పటిష్టంగా ఉన్న రిజర్వేషన్లను అమలు చేస్తామని అన్నారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌లో త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా చేశాం. ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని మోదీ పరిసమాప్తం చేశారు. దేశాన్ని సురక్షితంగా ఉంచారు. కాంగ్రెస్, భారాస, మజ్లిస్ మధ్య త్రికోణ బంధం ఉంది. మూడు పార్టీలు హైదరాబాద్ విమోచన దినోత్సవం నిర్వహించవు. రద్దు చేసిన ట్రిపుల్ తలాక్‌ను పునరుద్ధరించేందుకు యత్నిస్తున్నారు. భువనగిరి టెక్స్‌టైల్ పరిశ్రమల కోసం మోదీ కృషి చేశారు. రూ.1500 కోట్లతో జాతీయ టెక్స్‌టైల్ విధానం అమల్లోకి తెచ్చాం. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు జాతీయ రహదారి నిర్మించాం. బీబీ నగర్ ఎయిమ్స్ నిర్మించి పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం. జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వే లైన్ల ఆధునికీకరణ చేపట్టాం. కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వే స్టేషన్ నిర్మిస్తున్నాం. భారాస ప్రభుత్వ హయాంలో కుటుంబం మాత్రమే బాగుపడిరది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఏటీఎంగా వాడుకుంటోంది అని అమిత్‌షా విమర్శించారు. ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఎన్నికల ప్రచారం... ప్రాథమిక హక్కు కాదు

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కు కాదు. న్యాయపరమైన హక్కు కూడా కాదని ఈడీ పేర్కొంది. గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను ఈడీ దాఖలు చేసింది.ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన దాఖలాలు అయితే లేవని ఈడీ తన అఫిడవిట్‌లో పేర్కొంది. అదీకాక ఆయన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి కూడా కాదని వివరించింది. గతంలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమన్లు తప్పించుకొనేందుకు అరవింద్ కేజ్రీవాల్, ఈ తరహా పద్ధతిని అనుసరించారని తన అఫిడవిట్‌లో ఈడీ గుర్తు చేసింది. ఎన్నికల ప్రచారం కోసం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఏ రాజకీయ నాయకుడు మధ్యంతర బెయిల్ ఇచ్చిన ఘటనలు అయితే లేవని తెలిపింది. గత మూడేళ్లలో చాలా ఎన్నికలు జరిగాయని అయితే అరెస్ట్ అయిన ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని అఫిడవిట్‌లో సోదాహరణగా వివరించింది. ఓ వేళ ఎన్నికల ప్రచారం కోసం కేజ్రీవాల్‌కు ప్రత్యేక రాయితీతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే అది చట్టం పరిధి దాటినట్లు అవుతుందంది. అనైతిక రాజకీయ నాయకులు ఎన్నికల ముసుగులో దర్యాప్తు నుంచి తప్పించుకొనేందుకు మధ్యంతర బెయిల్ పేరిట ప్రయత్నిస్తారని తన అఫిడవిట్‌లో ఈడీ ఆరోపించింది. ఓ వేళ జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న వ్యక్తులు ఎన్నికల బరిలో నిలిచినా వారికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని ఈడీ తన అఫిడవిట్‌లో గుర్తు చేసింది. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఈడీ, కేజ్రీవాల్ తరఫు న్యాయవాదుల వాదనలను జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మసనం విని తీర్పును శుక్రవారానికి రిజర్వ్ చేసింది. ఆ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వవద్దంటూ సుప్రీంకోర్టులో ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఓ వేళ అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే అధికారిక విధుల్లో పాల్గొనడం కానీ ఫైళ్లపై సంతకాలు కానీ చేయకూడదంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## మోడీని విమర్శించమని జగన్ రెడ్డికి చెప్పండి

**పార్వతీపురం మే 9(నిఘా న్యూస్):** ఈ ఎన్నికల్లో వైకాపా ఫ్యాన్ ముక్కలవడం ఖాయం అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. తెదేపా, భాజపా, జనసేన కూటమి విజయం తథ్యమన్నారు. వైకాపావి నవరత్నాలు కాదు. నవమోసాలని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొస్తు న్నామని చెప్పారు. రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయి. దళిత, గిరిజన ద్రోహి జలగ జగన్. ఓటేసిన వారిని కాటేసే రకం ఆయనది. ఏకలవ్య మోడల్ స్కూళ్లను నిర్వీర్యం చేశారు. లేటరైట్ ముసుగులో బాక్సైట్‌ను దోచుకున్నారు. విద్యుత్ ఛార్జీలతో పాటు అన్ని ధరలనూ పెంచేశారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపుల్లేవు. ఆ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు పోతోంది. ఉద్యోగాల్లేక యువత రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. జగన్ విరీ బిడ్డ కాదు రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ గడ్డ. జాబు రావాలంటే కూటమి అధికారంలోకి రావాలని చంద్రబాబు అన్నారు. వైసీపీ నేతలు విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి మంత్రి బొత్స సత్తిబాబు ఊడిగం చేస్తున్నారని చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఉత్తరాంధ్రను బొత్స కుటుంబం దోచుకుందని ఆరోపించా రు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవినీతిపరుడనే స్థాయా బొత్సది కాదని హితవు పలికారు. విరీకు దమ్ముంటే ప్రధాన మంత్రిని విరీ జగన్ రెడ్డి విమర్శించి చూడమను అని అన్నారు. బొత్స పన్నెపోయిందని చంద్రబాబు అనగానే జనం కేరింతలు కొట్టారు. జగన్ రెడ్డి తెచ్చినవి నవ రత్నాలు కాదు అవి నకిలీ రత్నాలని ఎద్దేవా చేశారు. చీపురుపల్లిలో జన సునావిరీ చూసి చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన... శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ

**హైదరాబాద్ మే 9(నిఘా న్యూస్):** తెలంగాణకు ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి శూన్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అదాని కాంగ్రెస్ మనిషి అన్నట్లు మోదీ మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తుందన్న సమాచారంతోనే మోదీ భయంతో మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ 10 ఏళ్ళు సీఎంగా ఉండి రాష్ట్రాన్ని నాశనం చేశారని విరుచుకుపడ్డారు. తడిసిన ధాన్యాన్ని ఎమ్మెస్పీ ధరకు ప్రభుత్వమే కొంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తవగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వేలాది మంది కాంగ్రెస్‌లో చేరుతున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. భాజపా, భారస ..తెలంగాణ ప్రజలను మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని విమర్శించా రు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. రిజర్వేషన్ల విషయంలో జనాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ ప్రజలకు భాజపా ఏవిరీ చేయలేదు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతోంది. దానిని జీర్ణించు కోలేకే భాజపా ఏదేదో మాట్లాడుతోంది. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. మా పార్టీకి అత్యధిక మెజార్టీ వస్తుందని అనేక సర్వేలు చెబుతున్నాయని ఉత్తమ్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. శంకరమ్మ కుటుంబం చేసిన త్యాగం కాంగ్రెస్ పార్టీ మరవదని మంత్రి తెలిపారు. గురువారం శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాకు చెందిన వందలాది మంది బీఆర్ఎస్ ముఖ్య నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఉత్సాహంగా ఉన్న నేతలను పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉ న్నాయని తెలిపారు.హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అబద్దాలు ప్రచారం చేసుకుని గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు.

## ప్రత్యేక హోదాను అమ్ముకున్న బాబు

(మొదటిపేజీ తరువాయి)

రిజర్వేషన్లు కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు. సిఎం జగన్ గురువారం రాయలసీమ జిల్లాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. కర్నూలు, కళ్యాణదుర్గం, రాజంపేటల్లో ప్రచారంలో టిడిపి, కూటమిలపై విరుచుకు పడ్డారు. జగన్ గెలిస్తేనే సంక్షేమం సాగుతుంద న్నారు. కల్యాణదుర్గంలో సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.14, 165 కోట్ల చెల్లింపు లకు ఈసీ బ్రేక్ వేసిందని టీడీపీ, బీజేపీ, జనసేన కుట్రతో పేదలకు నష్టం జరుగుతోం దని దుయ్యబట్టారు. రైతులు, విద్యార్థులు, మహిళలకు డబ్బులు చేరకుండా కుట్ర చేయడంతో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించ కుండా మోకాలడ్డు పెట్టిందని మండిపడ్డారు. ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం పథకాల చెల్లింపులకు ఈసీ నిరాకరించిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించ కుండా చేసిందని సీఎం జగన్ తెలిపారు. తెలంగాణలో అనుమతిచ్చి ఏపీలో అనుమతివ్వ లేదని గుర్తు చేశారు. 2019 పసుపు కుంకుమ కి అనుమతిచ్చిన ఈసీ ఇప్పుడు నిరాకరించిన విషయాన్ని ప్రస్తావించారు. కూటమి ఒత్తిడి, ఫిర్యాదులతో ఈసీ నిరాకరించినట్లు విమర్శించారు. వైఎస్సార్ కల్యాణమస్తు పథకం చెల్లింపులకు ఈసీ అడ్డు చెప్పిందని, ఐదేళ్ల నుంచి అమల్లో ఉన్న పథకాల చెల్లింపులకు నిరాకరించినట్లు పేర్కొన్నారు. ఈసీ నియమించిన స్క్రీనింగ్ కమిటీ సిఫార్సు చేసినా నిరాకరించిందని తెలిపారు. కూటమి కుట్ర రైతులు, విద్యార్థులు, మహిళలకు శాపంగా మారిందని మండిపడ్డారు. చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడ మేనని పొరపాటున బాబుకు ఓటేస్తే పథకాలు ముగింపేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట రైల్వే కోడూరు రోడ్డులో ప్రచార సభలో మాట్లాడుతూ చంద్రబాబు. మోదీ, అమిత్‌షాను తీసుకొచ్చి సభలు పెట్టించారు. ప్రత్యేక హోదా హావిరీ వస్తుందేమోనని ప్రజలు ఎదురు చూశారు. వాళ్లు ప్రత్యేక హోదా హావిరీ ఇవ్వకుండా విమర్శించి వెళ్లిపోయారని అంటూ సీఎం జగన్ మండిపడ్డారు. చంద్రబాబు అంతటి అవినీతిపరుడు దేశంలోనే లేడని మోదీ అన్నారు. కూటమిలో చేరగానే అదే నోటితో చంద్రబాబును పొగుడుతున్నాడు. చంద్రబాబు, దత్తపుత్రుడికి ఏం కావాల్లో అది మాత్రమే మాట్లాడారు. పెత్తందార్ల కూటమిని వ్యతిరేకించండి‘ అంటూ సీఎం జగన్ పిలుపునిచ్చారు. గతంలో ఇదే కూటమి ఇచ్చిన హావిరీల్లో ఒక్కటైనా నెరవేర్చారా చంద్రబాబు కూటమి పెత్తందార్ల కూటమి. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ విరీడియం తీసుకొస్తే వ్యతిరేకించారు. పెత్తందార్ల పిల్లలు మాత్రమే ఇంగ్లీష్ విరీడియంలో చదువుకోవాలా 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. మేనిఫెస్టోలోని 99 శాతం హావిరీలను నెరవేర్చాం. 2 లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం. అక్క చెల్లెమ్మలకు నేరుగా రూ.2 లక్షల 70 వేల కోట్లు అందించాం‘ అని సీఎం వివరించారు. గతంలో ఎప్పుడైనా ఇంత మంచి జరిగిందా. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖ లు మార్చాం. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ విరీడియం తీసుకొచ్చాం. 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, సబ్జెక్ట్ టీచర్లు. ప్రభుత్వ స్కూళ్లలో 6వ తరగతి నుంచే డిజిటల్ బోధన. ఇంటర్నేషనల్ యూనివర్శిటీల తో సర్టిఫైడ్ కోర్సులు. పిల్లల చదువు కోసం తల్లులను ప్రోత్సహిస్తూ అమ్మఒడి. విద్యారంగంలో జరిగిన విప్లవాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా మహిళా సాధికారతకు అర్థం చెప్తూ అక్క చెల్లెమ్మలకు తోడుగా ఉ న్నాం. మొదటిసారి మేనిఫెస్టో అనే పదానికి విశ్వసనీయత తీసుకొచ్చాం అని సీఎం జగన్ పేర్కొన్నారు. రాజంపేటలో అక్కచెల్లెమ్మల పేరిట 4వేల ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్, ఇళ్ల నిర్మాణం చేపట్టామని అన్నారు. జరగబోయే ఈ ఎన్నికలు పథకాల కొనసాగింపును నిర్ణయించేవి. రాజంపేట కేంద్రంగా అన్నమయ్య కాలేజ్‌ను యూనివర్శిటీగా తీర్చిదిద్దాం. విరీ బిడ్డ తీసుకున్న నిర్ణయం రాజంపేట చరిత్రలో నిలిచిపోతుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత రాజంపేటలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని హావిరీ ఇచ్చారు.

## భద్రకాళి ఆలయంలో... బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**వరంగల్ మే 9 (నిఘా న్యూస్):** చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో స్వయం వ్యక్తమై దర్శింపవచ్చిన భక్తుల పాలిట కోరిన కోర్కెలకు కొంగు బంగారమగుచూ పరమ పావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతు న్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో పది రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మో త్సవాలకు గురువారం అంకురార్పణ జరిగిన ది. అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట ఆలయ అర్చకులు అమ్మవారికి ఉ త్సవంగీకార ప్రార్ధన జరిపారు. అనుజ్ఞ లభించి న వెంటనే అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహిం చి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను ప్రారంభించా రు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, నాంది, ఇవాహవాదనం, బ్రహ్మాకూర్చహోమం, పంచ గవ్య ప్రాశన, ఋత్విగ్వరణం, మధుపర్కవిధి జరిపి వాస్తుయాగం, పర్యగ్నికరణం, మృత్సంగ్ర హణం, ధ్వజాధివాస కార్యక్రమాలు నిర్వహించి ఉదయం గణపతి సేవను, సాయంకాలం శ్రీ సుబ్రహ్మణ్య సేవ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు. అనంతరం ప్రతిసర బంధం, ఉదకశాంతి నిర్వహించి రక్షోఘ్న హోరామం అనంతరం బ్రహ్మోత్సవ అంకురా ర్పణ జరిపి సాయంతన పూజ నిర్వహించడం



తో కార్యక్రమం పూర్తయింది. గురువారం అంకురార్పణ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా మున్నూరు కాపు సంఘం ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆలయానికి విచ్చేసిన మున్నూరు కాపు సంఘం సభ్యులు వందలాదిగా వరంగల్ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య నేతృత్వంలో మేళ తాళాలతో పట్టుచీరలు, పూజాద్రవ్యాలు అమ్మవారికి సమర్పించి పూజాదికములు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం ప్రముఖులలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు కొండ దేవయ్య, జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, కనుకుంట్ల రవికుమార్, దిక్కి రాజ్కుమార్, పెరుకారి శ్రీధర్, బండి కుమార్ స్వామి, పాటి శ్రీనివాస్, పూజారి సత్యనారాయణ, మందాటి మనోజ్, వరుణ్, సుంకరి రాఘవేందర్, వేణుగోపాల్, పరమేశ్వర్, మధుసూదన్, ఓగిలి శెట్టి అనిల్ కుమార్, బండి రమేష్, దామరశెట్టి ఉత్తరయ్య, పెండాల్య సంపత్ తదితరులు పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజనల్ మేనేజర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి. విష్ణువర్ధన్ ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించారు. వీరి వెంట వరంగల్ ఎం.జి.ఎం. బ్రాంచి మేనేజర్ డి బిక్షపతి తదితరులున్నారు. శంకర జయంతి రోజున అమ్మవారికి జరుపబడే కళ్యాణోత్సవానికి తలంబ్రాల బియ్యం, పంచ భాధ్యాలు రీజనల్ మేనేజరు నిష్ణువర్ధన్ చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు.

ఆలయ ప్రాంగణమంతా భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, పెండాల్స్, చల్లటి త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ తదితర ఏర్పాటు దేవాలయ కార్యనిర్వహనాధికారి అసిస్టెంట్ కమీషనర్ శేషుభారతి చేశారు. వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ధ్వజారోహణ కార్యక్రమంతో 10 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతాయని యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ ప్రధానార్చకులు శేషు తెలిపారు.

## ఎమోషనల్ డ్రామాతో... ప్రజలను ఫూల్స్ చేస్తున్న మోడీ

(మొదటిపేజీ తరువాయి)

పట్టణంలో పర్యటించిన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలు, 420 హావిరీలతో మోసం చేసిందని మండిపడ్డారు. రైతుబంధు కింద రూ.15వేలు ఇస్తామని చెప్పారని ఇవ్వకుండా దోఖా చేశారని మేం రెండు వేల పింఛన్ ఇస్తే 4 వేలు ఇస్తామని చెప్పి దోఖా చేసింద్రు అని మండిపడ్డారు. మేం ఇచ్చిన వాటికి డబుల్, త్రిబుల్ ఇస్తామని చెప్పి ప్రజలను మోసగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు 5 లక్షల గ్యారంటీ కార్డు ఇస్తామన్నారు. ఎవరికైనా ఇచ్చింద్రా అని ప్రశ్నించారు. ఇచ్చిన హావిరీల్లో మహిళలకు ఫ్రీ బస్సు మాత్రం నెరవేర్చారని కేసీఆర్ అన్నారు. ఈ స్కీమ్‌తో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని అన్నారు.గోదావరి నిండా బ్యారేజిలు కట్టి అమృతధారల్లాంటి నాలుగు జలధారలను ఈ కరీంనగర్ చుట్టూ నిర్మించామని కేసీఆర్ తెలిపారు. కానీ అవన్నీ ఇవాళ మాయమైన యని అన్నారు. మళ్లీ ఊళ్లళ్లకు బోరుబండ్లు వస్తున్నాయని పూడికలు తీసే క్రేన్లు వస్తున్నాయని రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు వచ్చినయని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డుల విరీద సన్నబియ్యం



ఇస్తామని చెప్పింద్రు సన్న బియ్యం ఇవ్వట్లేదు. ఏ ఒక్క వాగ్దానం కూడా కాలేదు. అయ్యే పరిస్థితి కూడా లేదు.’ అని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత ఈ ప్రభుత్వం ఉ ంటదో ఊడుతదో.. ఏం జరుగుతదో తెలియద ని అన్నారు. ఎమోషనల్ డ్రామాతో పదేళ్లుగా మోదీ నేతృత్వంలోని కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ను ఫూల్స్ చేస్తుందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆయన కరీంనగర్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో నిర్వహించి న కార్నర్ విరీటింగ్‌లో మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడు పార్టీలు విరీ ముందున్నయ్ ఇందులో దేశాన్ని పాలిస్తున్న భారతీయ జనతా పార్టీ విరీ ముందున్నది. ఒక్కటే మాట మనవి చేస్తున్న. పదేళ్లనాడు ఈ దేశానికి ప్రధానిమంత్రి అయ్యిండు. దగ్గర దగ్గర 150 హావిరీలు ఇచ్చిండు. ఏ ఒక్క హావిరీ అన్న నెరవేర్చిండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ ఏమన్నా అయ్యిందా? దేశ్‌కా సత్యనాశ్ అయ్యింది. అచ్చేదిన్ రాలేదు కానీ.. సచ్చేదిన్ వచ్చినయ్. పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరల పెరిగినయ్. పేదలు బతకలేని పరిస్థితి వచ్చింది తప్ప అచ్చేదిన్ రాలేదు. వికసిత్ భారత్ కాలేదు కానీ.. విఫల భారత్ అయ్యింది’ అంటూ మండిపడ్డారు. దండంపెట్టి చెబుతున్నా ఆలోచించండి. మాట్లాడితే పాకిస్తాన్‌ను చూపించాలి. పాకిస్తాన్ చిన్న దేశం. ఒక్క జాపట్ కొడితే 25 ఏళ్లు మన తెరువురాదు. వాణ్ణి చూపించి, ఓ డ్రామా చేసి ఎమోషనల్ డ్రామా చేసి మనల్ని పది సంవత్సరాలు ఫూల్స్ చేస్తున్నరు. అందరూ దయచేసి ఆలోచన చేయాలి. ముఖ్యంగా యువ కులు, విద్యావంతులు, మేధావులు, కరీంనగర్ పట్టణంలో ఉన్న రచయితలకు దండంపెట్టి చెబుతున్న మోదీ చేసే ఎమోషనల్ బ్లాక్ మెయిల్ క్యారీ అయితే ఈ దేశం ఇప్పటికే సర్వనాశనం అయ్యింది. ఎన్నికల ముందు బెల్ట్ షాపులు రద్దు చేస్తామని చెప్పారని కేసీఆర్ గుర్తు చేశారు. బెల్ట్ షాపులు రద్దు చేయలేదు కానీ మద్యం అమ్మకాలు మాత్రం పెరిగాయని అన్నారు. ముస్లిం మైనార్టీలను కూడా మోసం చేశారని ధ్వజమెత్తారు.

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్లు

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన బీఆర్ఎస్ నుంచి జనగామ ఎమ్మెల్యేగా గెలవడంతో ఎమ్మెల్సీ పదవికి డిసెంబరు 9న రాజీనామా చేశారు. ఈ క్రమంలో ఈసీ ఈ స్థానానికి షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఈ ఉప ఎన్నికకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డిలు పోటీలో ఉన్నారు. ఉ ప ఎన్నిక జరిగే సెగ్మెంట్ పరిధిలో మొత్తం 12 జిల్లాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు తమ ప్రచారాన్ని మొదలు పెట్టారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఇప్పటికే వివిధ సంఘాలు మద్దతు ప్రకటించాయి. గతంలో ఆయన ఇండిపెండెంట్ గా పోటీ చేసి, రెండో స్థానంలో నిలిచారు. ప్రైవేట్ టీచర్లు, టీచర్ల సంఘాలు, యువజన సంఘాలతో అభ్యర్థులు చర్చలు చేస్తూ, తమకు మద్దతివ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారు.

## మహిళలకు 20 వేల కోట్ల... వడ్డీ లేని రుణాలు

(మొదటిపేజీ తరువాయి)

నోరు తెరిస్తే అదొక డ్రైయినేజీ అని, అడ్డూ అదుపు లేకుండా విమర్శలు చేస్తున్నాడని అన్నారు.ఇంకొక్క రోజే ఉంది ప్రజలారా మీరే కీలకం ఎల్లుండి శనివారంతో ప్రచారం ముగుస్తుందని, ప్రజలారా పల్లెల్లో ముమ్మర ప్రచారం చేయాలని, మీరే మంత్రులుగా మరింతగా కృషిచేసి రఘురాం రెడ్డికి భారీ మెజారిటీని అందించాలని కోరారు. బీజేపీ పదేళ్ల పాలనలో తెలంగాణకు ఇచ్చిందేమీ లేదని రాష్ట్ర మంత్రి పొంగులేటి అన్నారు. కోట్లాది రూపాయల నిధులు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని, పన్నుల రూపంలో వేలాది కోట్ల రూపాయలు తీసుకుని.. నామమాత్రంగా రాష్ట్రానికి కేటాయించారని తెలిపారు. మీరు ఏమైనా బిచ్చం వేస్తున్నారా..? అని ప్రశ్నించారు. రఘురాం రెడ్డి గెలిచాక.. ఎర్రుపాలెం లో శాతవాహన ఎక్స్‌ప్రెస్ ను నిలుపుదామని అన్నారు. మహిళలందరూ ఆర్థికంగా నిలదొక్కుకునేలా.. ఏడాదికీ రూ.20 వేల కోట్ల చొప్పున.. ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక.. ఈ ప్రక్రియ మొదలవుతుందని ప్రకటించారు. ఎర్రుపాలెంలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తామని అన్నారు. వాటి రైతుల కోసం ఇందిరమ్మ డెయిరీ పనులు మొదలయ్యాయని అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొద్ది కాలంలోనే ఎంతో చేశామని అన్నారు. బీఆర్ఎస్ పాలకులు ఆర్థిక వ్యవస్థను దెబ్బతీశారని దాన్ని సరిదిద్దుతూ ఉద్యోగులకు వేతనాలు అందజేస్తూ ముందుకు సాగుతున్నా మన్నారు. ఎన్నికల్లో రఘురాం రెడ్డికి తనకంటే రెట్టింపు మెజారిటీ అందించాలని కోరారు.

## చిరంజీవికి పద్మ విభూషణ్



(మొదటిపేజీ తరువాయి)

విభూషణ్ అందుకున్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అవార్డును చిరంజీవికి అందించారు. చిరంజీవితో పాటుగా పలువురు పద్మ అవార్డులు అందుకున్నారు. కళారంగానికి అందించిన సేవలకు గుర్తింపుగా చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి సతీమణి సురేఖ, కుమారుడు రామ్ చరణ్, కోడలు ఉపాసన పాల్గొన్నారు. ఈ ఏడాది కేంద్రం ఐదుగురికి పద్మ విభూషణ్, 17 మందికి పద్మ భూషణ్, 110 మందికి పద్మ శ్రీ పురస్కారాలు ప్రకటించింది. 1978లో సినీ కెరీర్ ప్రారంభించిన చిరంజీవి స్వయం కృషితో అలుపెరగకుండా సినిమాలు చేస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. సినిమాలే కాకుండా సామాజికంగా ఎన్నో సేవలు చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం చిరంజీవిని పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన సంగతి తెలిసిందే. ఇక చిరు సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆయన విశ్వంభర మూవీతో ప్రేక్షకులను పలకరించనున్నారు. బింబిసార ఫేమ్ వశిష్ట ఈ చిత్ర దర్శకుడు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరంజీవికి జోడీగా త్రిష నటిస్తుంది. ఈషా చావ్లా, సురభి వంటి యంగ్ హీరోయిన్స్ సైతం జాయిన్ అయ్యారు. వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేయనున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 2024 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం 132 మందికి పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. వారిలో 67 మందికి ఏప్రిల్ 22వ తేదీన పద్మ అవార్డుల్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయగా మిగిలిన 65 మందికి గురువారం సాయంత్రం ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉపరాష్ట్రపతి, పలువు కేంద్రమంత్రులతో పాటు అధికారులు హాజరయ్యారు. వివిధ రంగాల్లో విశేష కృషి సేవలందించిన వారిని పద్మ భూషణ్, పద్మ విభూషణ్, పద్మశ్రీ పురస్కారాలను అందించారు. అసాధారణమైన విశిష్ట సేవకు పద్మవిభూషణ్, ఉన్నత స్థాయి విశిష్ట సేవలకు పద్మభూషణ్, విశిష్ట సేవలకు పద్మశ్రీ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ అవార్డు గ్రహీతల్లో 30 మంది మహిళలు ఉండటం విశేషం. మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ అవార్డు అందుకోవడంతో పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

అక్కినేని నాగేశ్వర్‌రావు తర్వాత టాలీవుడ్‌లో ఈ అవార్డు అందుకోనున్న రెండవ నటుడు చిరంజీవి కావడం విశేషం. ఈ స్పెషల్ ఈవెంట్ మెగా అభిమానులందరికీ ప్రత్యేకమని చెప్పవచ్చు. ఈ సందర్భంగా అనేక మంది సినీ ప్రముఖులతోపాటు పలువురు అభిమానులు కూడా సోషల్ విరీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

## దేవరాపల్లిలో వైసిపి నేతల బైక్ ర్యాలీ



**అనకాపల్లి, మే 9 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో అనకాపల్లి ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వందలాది ద్విచక్రవాహనాలపై వైసీపీ శ్రేణులు వైసీపీ నినాదాలతో పలు కాలనీలలో పర్యటించిన అయన వైసిపి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం దేవారపల్లికి జరిగిన మంచిని, అభివృద్ధిని గుర్తు చేసుకుని ఓటు వేయాలని ప్రజలను కోరి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రీ సత్యం, మండల అధ్యక్షులు బూరె బాబురావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు కూలీలను కలిసిన కాంగ్రెస్ నేతలు



**తూప్రాన్, మే 9 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని నరసంపల్లి గ్రామంలో మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా ఉపాధి కూలీల వద్దకు వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయమని అర్చించారు. కాంగ్రెస్ గ్రామ నాయకులు జింక మల్లేష్ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగింది. మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒరగా పెట్టింది ఏమీ లేదని దళిత బందు, మైనార్టీ బందు, బిసి బందు అన్ని బందు చేసి చివరికి ఆ పార్టీయే బందు అయిపోయిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి నాయక్ జింక చంద్రం, చాప శీను జింక లింగం సుధాకర్ ముత్యాలు, నరేష్, చందర్, బిక్య చంద్రశేఖర్, సత్యనారాయణ, బైకాని నర్సింగరావు శ్రీకాంత్, బాబు, మధు, కుమార్ నాగరాజు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచులు



**మనోహరబాద్, మే 9 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆరిపోయే దీపం అని మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ లో మోసగాళ్లు, దొంగలే మిగుల్తారని అన్నారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి వారి అనుచరులతో కలిసి నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వారికి నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బిఆర్ఎస్ లో ఉంటే మోసపోవడం తప్ప ఏమిలేదని అన్నారు. ఈసందర్భంగా సంజీవరెడ్డి, శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ లో ఉంటే విలువ లేదని ప్రజలకు సేవ చేయలేమని సిఎం. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న సంక్షేమ విధానాలు నచ్చి కాంగ్రెస్ లో చేరుతున్నట్లు వారు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మాత్రమే మనుగడ సాగిస్తుందని అందుకే ప్రజలు కాంగ్రెస్ ను విశ్వసిస్తున్నారని అన్నారు. వారితో నాయకులు మాజీ సర్పంచి డాక్టర్ పెంటన్న, సాధు సత్యనారాయణ, సింగి మహిపాల్ రెడ్డి, రమేష్ చారి, మస్తాన్ పటేల్ రామిరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో బూత్ లెవెల్ కమిటీ సమావేశం



**నాచారం, మే 9 (నిఘా న్యూస్):** 13వ తారీకు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు నాచారం డివిజన్ బూత్ కమిటీ సభ్యులంతా సన్నద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటేసిన మన బిఆర్ఎస్ పార్టీ అభిమానులందరితో తిరిగి అదే విధంగా ఓటు వేయించాలని కాంగ్రెస్ లేదా బిజెపికి ఓటు వేసిన వారిని కూడా బిఆర్ఎస్ కు ఓటు వేసే విధంగా ప్రచారం చేయాలని గ్రేటర్ బారాస నాయకులు సాయి జన శేఖర్ తెలిపారు. నాచారంలో బూత్ లెవెల్ కమిటీ సభ్యులతో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంకొంచెం హుషారుగా పనిచేయాలని తెలిపారు. నాచారంలో కార్పొరేటర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాబోయే ఎంపీ కూడా బిఆర్ఎస్ పార్టీ అయి ఉండాలని ఆకాంక్షించారు. రాగిడి లక్ష్మారెడ్డి గెలుపులో నాచారం ముఖ్య పాత్ర పోషించాలని కోరారు. కార్పొరేటర్ శాంతి మీకోసం పనిచేస్తుందని అలాగే శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఏ ఆపద వచ్చినా ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా మీ వెంట ఉంటాడని తెలిపారు.

## కాంగ్రెస్ ను గెలిపించాలని ఉపాధి కూలీలకు విజ్ఞప్తి



**లోకేశ్వరం, మే 9 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణకు మద్దతుగా లోకేశ్వర మండలంలోని మొహాల, పలు గ్రామాల్లో గురువారం నాయకులు వైస్ ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం గ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దీంతో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన విషయాన్ని తెలియజేస్తూ మద్దతు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# బాబు పాలనలోనే ఏపీ అభివృద్ధి సాధ్యం

### కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం




**చంద్రగిరి, మే 9 (నిఘా న్యూస్):** పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ సూరినేనివారిపల్లి నాయి బ్రాహ్మణ కాలనీలో గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి వినుకొండ సుబ్రహ్మణ్యం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని'ని మే 13న జరిగే ఎన్నికలలో అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నాయకుడు కృష్ణయ్య,బీసీ నాయకులు కనకరాజు,టిజె ప్రవీణ్ కుమార్,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ టిడిపి రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ వినుకొండ సుబ్రహ్మణ్యం పాకాల టిడిపి కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ పాలన మొట్ట మొదట కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బీసీలను గుర్తించి వారికి రిజర్వేషన్ లు ప్రవేశపెట్టారని,బడుగు బలహీన వర్గాలకు రెండు రూపాయలకు బియ్యం,పేదలకు దుస్తులు,50 రూపాయలకే రైతులకు కరెంట్ చార్జీ ఉండే విధంగా అభివృద్ధి చేశారని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో బీసీలకు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా కృషి చేశారని తెలిపారు. కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి బిడ్డగా వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ అంటే ఎంతో అభివృద్ధి చేస్తారని ఆశతో అత్యధిక సీట్లు వచ్చేలాగా ప్రజలు గెలిపించారన్నారు. ఐదేళ్ల పరిపాలనలో ఏ విధంగా రాష్ట్రం అభివృద్ధి చెందిందో ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే పులివర్తి నానిని అత్యధిక మెజారిటీతో గెలిపించి,నారా చంద్రబాబు నాయుడుకి బహుమతిగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కనకరాజు,టిజె ప్రవీణ్ కుమార్,రంజిత్, నాయి బ్రాహ్మణ నాయకుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో.. పొరపాట్లకు చోటు ఇవ్వద్దు

### జిల్లా ఎన్నికల అధికారి డా.మనజిర్ జిలానీ




**శ్రీకాకుళం, మే 9 (నిఘా న్యూస్):** ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలని, ఎన్నికల నిర్వహణలో పీవోలు, ఏపీఓల కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలానీ సమూన్ పీవోలు, ఏపీఓలను దిశా నిర్దేశం చేయాలని ఆర్.ఓలకు ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నుండి ఎనిమిది నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నియోజకవర్గంలో చేపడుతున్న పనులపై ఆరాతీశారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులపై ఉందన్నారు. పి.ఓలు, ఎ.పి.ఓలు చేపడుతున్న పనులపై ఆర్ఓ లు ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ జరిగే సమయంలో ఈవీఎంలు మొరాయిస్తే ఏమి చేయాలో ప్రతి ఒక్క పిఓ, ఏపీఓకు తెలియాల్సి ఉందన్నారు. ఈవీఎంలో ఒక ఓటు పడిన తర్వాత ఏదైనా సమస్య తలెత్తితే రెండో ఈవీఎంను వినియోగించాలని పోలింగ్ పూర్తయిన పిదప మొదటి ఈవిఎంతో పాటు రెండో ఈవీఎంను రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాల్సిన బాధ్యత పిఓపై ఉందన్నారు. పోలింగ్ జరిగే సమయంలో అనుకోని సంఘటనలు ఏమైనా జరిగితే ఆ విషయం వెంటనే సంబంధిత సెక్టోరల్ అధికారికి, ఏఆర్ఓకు, రిటర్నింగ్ అధికారికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



**సిద్దిపేట, మే 9 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, సిద్దిపేట, గజ్వేల్ లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు క్యాడర్ లేదని తెలంగాణ జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతుల ప్రశాంత్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, కొండపాక బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ పార్లమెంట్ సభ్యుడు వెంకట్రామిరెడ్డికి మద్దతినివ్వాలని కోరుతూ గడపగడపకు కరపత్రాలను పంచారు. తిప్పారం గ్రామంలో ఆకుల భద్రప్ప బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపడుతూ కారు గుర్తుకు ఓటేసి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కొరారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేసిఆర్ తెలంగాణ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ, ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ ప్రచారం నిర్వహించారు. మన నియోజకవర్గంలో బీజేపి, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత మాటలు నమ్మి ఓట్లు వేస్తె కష్టాలను తెచ్చిపెట్టుకున్న వాళ్ళం అవుతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి ఇప్పటికే మోసపోయామని అన్నారు. కేసిఆర్ బలపర్చిన వెంకట్రామిరెడ్డిని అధికసంఖ్యలో గెలిపించి బీఆర్ఎస్ పార్టీకి బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంధాలయం చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఎంపిపి బొద్దుల కనకయ్య తిమ్మారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ మల్లుమారి రవిందర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ర్యాగల దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయం: అనంతుల



**సిద్దిపేట, మే 9 (నిఘా న్యూస్):** కేంద్రంలో ఇండియా కూటమిదే అధికారం అని, సిపిఎమ్ కొండపాక మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ లు అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ, జప్తినాచారం, వెలికట్ట, మార్పడ్గ, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాలు ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు, కార్మికులు పోరాడి సాధించుకున్న నలపై నాలుగు కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి, పెట్టుబడిదారులకు అనుకూలంగా మల్చిన చట్టాలతో ద్రోహం చేసింది బీజేపి కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోదీ అని ఓటర్లకు గుర్తు చేశారు. లౌకిక భారత దేశంలో దేవుళ్ళ పేరుతో మత రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఇలాంటి మతోన్మాద శక్తులను చిత్తుగా ఓడించి భారత దేశ సార్వభౌమధికారాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్నన్ని రోజులు నియంత పోకడలతో కుటుంబ పాలన కొనసాగిస్తూ రాష్ట్రాని దోచుకుతిన్న కేసిఆర్, నరేంద్రమోదీలు ఇద్దరు ఒకటేనని ఇలాంటి నాయకులకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. సోమవారం జరిగే పార్లమెంట్ పోలింగ్ కేంద్రంలో చెయ్యి గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో నీలం మధు ముద్దిరాజ్ ను గెలిపించి సోనియా, రాహుల్ గాంధీకి బహుమతిగా అందివాలని ఇంటింటి ప్రచారంలో కోరారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లీఖర్జున్, ఎమ్ పి టి సి అంజనేయులు, పీఏ సిఎస్ డైరెక్టర్లు. బూర్గుల సురేందర్ రావు, సాలయ్య, మండల కోఆర్డినేటర్ చిరంజీవి,సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రభాస్, గ్రామాల పార్టీ అధ్యక్షులు . పంజ అఖిల్ యాదవ్, పెరుగు తిరుపతి, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మహదేవ్, మంచాల చిన్న శ్రీనివాస్, సిపిఎం నాయకులు కనకచారి, కనకయ్య, పర్షరాములు, మహేష్, ఆరేపల్లి శ్రీనివాస్,భాస్కర్, పబ్బోజు రాజయ్య, తిరుపతిరెడ్డి, రవీందర్ రెడ్డి,రాజేశం,రాజు, సురి, తిరుపతి, కనకరావు, రాజ్కుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరిలో కాంగ్రెస్ ప్రచారం



**అనంతగిరి, మే 9 (నిఘా న్యూస్):** నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ నియోజకవర్గం శాసనసభ్యురాలు పద్మావతిరెడ్డి ఆదేశానుసారం అనంతగిరి మండలంలోని వాయిలసింగవరం వసంతాపురం త్రిపురవరం అమీనాబాద్ గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి అధ్యక్షుడు కొండపల్లి వాసు మండల యం పీ పీ చుండూరు వెంకటేశ్వర్లు మండల జెడ్ పీ టీ సి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి మండల నాయకులు బుర్రా పుల్లారెడ్డి బాబూ నాయక్ సిపిఎం నేత దేగ కొండయ్య వెంపటి వెంకటేశ్వరరావు కృష్ణయ్య శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ కార్యదర్శి గద్దె రామారావు కొల్లు సుబ్బారావు హనుమంతు వెంకటేశ్వర్లు త్రిపురవరం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతిమందడి వీరమ్మ రంగారెడ్డి అమీనాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ రజిత రెడ్డి



**చిలుకా నగర్, మే 9 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి రజిత రెడ్డి పేర్కొన్నారు. సునీత రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. గురువారం చిల్కానగర్ డివిజన్ లోని బీరప్పగడ్డ, అన్నపూర్ణ కాలనీ, బ్యాంక్ కాలనీ, అంబెడ్కర్ నగర్, ఇందిరా నగర్ ,సీతారామ కాలనీ లో సునీత రెడ్డి గెలుపు కోసం రజిత రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్ ఇంచార్జ్ యాదగిరి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆరేపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరికలు



**సిద్దిపేట, మే 9 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీఎస్పీ, పార్టీల నాయకులు కొమ్ము స్వామి, కొమ్ము లక్ష్మణ్ ,చినర్సు కర్ణాకర్ బాకీ రవి ,పల్లె రాజశేఖర్ రోడ్డ ప్రవీణ్ పల్లె స్వామి ,కొమ్ము నర్సింలు ,అరుణ్ ,కర్ణాకర్ ,సాయి ,పల్లె రాజు ,బాలకృష్ణ ,నాగరాజు ,నరేష్ ,కృష్ణ లతో పాటు మరికొంతమంది గురువారం దుద్దెడ సర్పంచ్ సిద్దిపేట జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఆరెపల్లి మహాదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పినారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతు, ప్రజలకు చేరువయ్యే దిశలో కొనసాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోహెడ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపాక లో కాంగ్రెస్ నేతల ప్రచారం



**సిద్దిపేట, మే 9 (నిఘా న్యూస్):** రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అయితే ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేస్తారని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్, సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్ర ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ పెడరేషన్ అధ్యక్షులు వడ్ల కొండ రవీందర్ గౌడ్, అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కొండపాక మండల పరిధిలోని దుద్దెడ వెలికట్ట రవీంద్రనగర్ గ్రామాలలో ఇంటింటిప్రచారం చేస్తూ మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నీలంమధుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మారబోయిన పర్శరాములు ఎన్ ఎస్ యూ ఐ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిలు కుంచెం రవి కొమ్ము భాను చందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడెల శ్రీను లక్ష్మణ్, అల్లేపు యాదగిరి కుంచెం కనకయ్యలు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో పేరాడ తిలక్ ప్రచారం



**సంతబొమ్మాళి, మే 9 (నిఘా న్యూస్):** టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలంలోని నరసాపురం,పాలతలగం, మలగాం, రుంకు హనుమంతు పురం గ్రామ పంచాయతీలలో ఇంటి ఇంటికి వైస్సార్సీపీ ఎన్నికలు ప్రచారంలో శ్రీకాకుళం ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్ పాల్గొన్నారు.గురువారం ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలన్నీ 99 శాతానికి పైగా అమలుచేసి పేదవారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేసారని ఆయన వివరించారు. మళ్ళీ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్ళీ జగనన్నను మనం ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి శ్రీకాకుళం ఎంపిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ని,టెక్కలి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ ను గెలిపించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

## గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్

### చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల



**చిలుకానగర్, మే 9 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో కార్పొరేటర్ బన్నాల గీత ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కరపత్రంతో కారు గుర్తుకు ఓటు వేసిభారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. డివిజన్లోని వివిధ బూత్ సభ్యులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి డమ్మీ బ్యాలెట్ పేపర్, డమ్మీ ఈవీఎంతో ప్రతి ఒక్కరికి సీరియల్ నంబర్ 4 పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదు మాసాల్లోనే కరెంటు కోతలు మంచినీటి కష్టాలు వంటి సమస్యలను ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని ప్రజలు ఒకసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్, బాలు యాదవ్, బాలు ముదిరాజ్, శ్రీనివాస్, గణేష్, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి



**పెబ్బేరు, మే 9 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల కేంద్రమైన రంగాపురం గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిన్నోడు ఆధ్వర్యంలో ఓటర్ల ఇళ్లకు వెళ్లి, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసమే పోరుడుతుంది, రైతుల కోసమే కొట్లాడుతుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిందని, తప్పకుండా విజయం సాధిస్తుందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి ఉపాధి కూలీలకు ప్రతీ రోజు నాలుగు వందలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, నాయకులు సాయిరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పెద్దింటి రామకోటి, ఎస్సి సెల్ కార్యదర్శి దారపోగు వెంకటేష్, బెరికీ లక్ష్మణ్, పిట్ట మన్యం, పిట్ట నాగేంద్రం, పిట్ట రాములు, దాది రాములు, దాది శేఖర్, గొల్ల రాముడు, పెద్దింటి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు మజ్జిగ కూల్ డ్రింక్స్ అందజేత



**గంభీరావుపేట, మే 9 (నిఘా న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఇంచార్జీ కొండూరి గాంధీ బాపు పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం సముద్ర లింగాపురం సింగసముద్రంలో నాగంపేట, మల్లుపల్లి, గ్రామాల్లో గురువారం కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఇంచార్జీ కొండూరి గాంధీ బాపు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసిందని, దళిత బంధు పేరుతో దళిత ప్రజలను మోసం చేశారని తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తుందని స్థలం లేని వారికి కూడా లక్ష రూపాయలతో స్థలం కొనుగోలు చేసి ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగంపేట ఎంపిటిసి మెర్గు నాగభూషణం, గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరు సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి పటేల్, రాగుల అంజిరెడ్డి, భూమరాజం, సామలేటి రాజేందర్ అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంకర్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు.

### దివంగత నేత శంకర్ గౌడ్ జయంతి వేడుకలు

### నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా



**శేరిలింగంపల్లి, మే 9 (నిఘా న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు, స్వర్గీయ మాజీ శేరలింగంపల్లి టిఆర్ఎస్ ఇంచార్జ్ కొండకల్ శంకర్ గౌడ్ జయంతి వేడుకలను గురువారం గచ్చిబౌలిలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలో శంకర్ గౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ వాడిని దశదిశల చాటిన గొప్ప తెలంగాణ వాదిగా శంకర్ గౌడ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. తెలంగాణఉద్యమంలో అందరినీ అమైక్యమయ్యేలా చేసి స్వరాష్ట్ర సాధనకు టిఆర్ఎస్ పార్టీ రథ సారథి కేసీఆర్ పిలుపు మేరకు ఎన్నో పోరాటాలు, రాస్తారోకోలు చేశారని గుర్తు చేశారు. ఉద్యమంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రాష్ట్ర సాధన ధ్యేయంగా పనిచేశారని కొనియాడారు.

# రావల్ కోల్ లో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**మేడ్చల్, మే 9 (నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి పార్లమెంట్ నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ కోరారు. గురువారం మేడ్చల్ మండలం రావల్ కోల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దయానంద్ యాదవ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలగాణ రాష్ట్రాన్ని రాబందుల పాలు చేయకుండా, రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని కేసీఆర్ కోసమైనా బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపించుకుంటే కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల వైస్ ఎంపీపీ వెంకటేశ్, సీనియర్ నాయకులు రాజమల్లారెడ్డి, రావల్ కోల్ గ్రామ మాజీ సర్పంచ్ మహేందర్ ముదిరాజ్, మేడ్చల్ మండల మండల జనరల్ సెక్రటరీ సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తిరెడ్డి నాయకులు నిశిత రెడ్డి మామిన్ల వెంకటేష్ యాదయ్య యాదవ్ సొసైటీ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రాలో బిఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం

**సైనిక్ పురి, మే 9 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉప్పల్ నియోజకవర్గం లోని కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ నుండి భారీ ర్యాలీ పాదయాత్ర ప్రారంభించారు. ఏ ఎస్.రావు నగర్, చర్లపల్లి, మీదుగా కుషాయిగూడ వరకు కొనసాగింది. ఎన్నికల ప్రచారంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ఇంఛార్జి మహమ్మద్ జహంగీర్ పాషా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి నాయకులు ఒకటవ వార్డు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వార్డు లోని ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని, డోర్ స్టిక్కర్స్ వేస్తూ కర పత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఐదు నెలల్లోనే పదేళ్లు వెనుకకు నెట్టి వేయబడ్డదని, మళ్ళీ పునర్నిర్మాణం జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను చట్ట సభల్లో నిలపాలన్నారు. కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలతో మాయ



మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు కాంగ్రెస్ చేతిలో బంధీ అయ్యిందన్నారు. ఎక్కడికి వెళ్లినా బీఆర్ఎస్ కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది అన్నారు. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల అన్ని సర్వేలు బిఆర్ఎస్ ముందుందని పేర్కొన్నారు.

# బిజెపిని గద్దె దించడమే కూటమి లక్ష్యం



### సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం

**వైరా, మే 9 (నిఘా న్యూస్):** బిజెపిని గద్దె దించడమే ఇండియా కూటమి లక్ష్యం అని సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం అన్నారు. గురువారం వైరా మండలం పరిధిలోని లక్ష్మీపురం, సిరిపురం, పూసలపాడు, విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు దాచాపురం ఖానాపురం గన్నవరం కొండకొడిమ, రెబ్బవరం తదితర గ్రామాల్లో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం, సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరావుతో కలిసి విస్తృతంగా పర్యటించి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. దేశాన్ని సర్వనాశనం చేసిన బిజెపిని గద్ద దించడమే లక్ష్యంగా ఇండియా కూటమి కృషి చేస్తుందని, కూటమీకి మద్దతుగా ప్రజలు ఓట్లేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలో రావడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. వ్యవసాయంగాన్ని దివాలా తీపించి, నిరుద్యోగాన్ని పెంచి మహిళలకు రక్షణ లేకుండా, రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని ఓడించడానికి అన్ని శక్తులు కలిసి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విప్పలమడక మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య, కొల్ల వెంకటేశ్వరరావు, దేవభక్తిని అర్జున్ రావు, వీరభద్రం, నల్లమల్ల కోటేశ్వరరావు బొమ్మిడాల ముత్తయ్య, బాణాల శ్రీనివాసరావు, బాణాల కృష్ణమాచారి, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జానీమియా, ఎంపీటీసీ సభ్యురాలు మాగంటి సుందరమ్మ, మాగంటి తిరుమలరావు, శీలం వెంకటరెడ్డి, శీలం విష్ణువర్ధన్ రెడ్డి, జ్రరిపోతుల పుష్పరాజ్యం తుము సుధాకర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# క్యామ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

**వలిగొండ, మే 9 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో మాజీ సర్పంచ్ ఆకుల వెంకన్న బోడ లక్ష్మీ బాలయ్య ఆధ్వర్యంలో క్యామ మల్లేశం గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుల వెంకన్న మాట్లాడుతూ అమలు గాని హామీలు ఇచ్చి ఈ తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలని ఈ వేములకొండ ప్రజలు నిర్ణయించుకున్నారు. క్యామ మల్లేశం గెలుపు ఖాయం అయింది. కాంగ్రెస్ పార్టీ ఓటు అడిగే హక్కు కూడా లేదు గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే మండలం ఏర్పాటయితదని చెప్పిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఐదు నెలలుగా వస్తుంది ఇంతవరకు మండలం విషయం ఏమైంది ఇంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. ప్రజలు చాలా తెలివైన వారు ఈ కాంగ్రెస్ పార్టీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయిని నాగేష్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేసిరెడ్డి



జనార్ధన్ రెడ్డి మాజీ తాజా వార్డు మెంబర్లు మట్టిపల్లి రమేష్ ఎండి దస్తగిరి యువజన నాయకులు అంబటి గిరి గ్రామ నాయకులు బత్తుల అచ్చయ్య పాల్వాయి శేఖర్ ఎరుపుల గంగయ్య ఇంజమూరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి గడ్డం

### మాజీ మేయర్ బొంతూ రామ్మోహన్



**రాజేంద్రనగర్, మే 9 (నిఘా న్యూస్):** ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే చేవెళ్ళ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపిద్దామని జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ అన్నారు. మైలార్దేవపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనుంజయ, కో,ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో బూతు కమిటీ సమావేశం గగన్ పహాడ్ లో ఏర్పాటు చేయగ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ హాజరై, బూత్ స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలకు మూడు రోజులే మిగిలి ఉందని కావున ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి వెళ్లి చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో థీమ్స్ చైర్మన్ ఫయాం భాయ్, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ ఖాజా సూర్యనారాయణ మహిళా ఉపాధ్యక్షురాలు సదా లక్ష్మీ, అడికే అర్జున్, సానం జీవన్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన పద్మశాలి సంఘం నేతలు



**పెద్దపల్లి, మే 9 (నిఘా న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ఆర్కే గార్డెన్స్ లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పద్మశాలి సంఘం సభ్యులు ఆడెపు సుధాకర్ వల్స నిలయ్యతో పాటు పద్మశాలి సంఘం సభ్యులు 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పెద్దపల్లి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తదుపరి కాల్వ శ్రీరాంపూర్ మండలం, మంగపేట, వెన్నంపల్లి గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ సతీష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగ ఆహ్వానించిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లిలో వైసిపి నేతల ప్రచారం



**జీలుగుమిల్లి, మే 9 (నిఘా న్యూస్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం దర్భగూడెం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మికి ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరు సునీల్ కుమార్ యాదవ్ కి ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలంటూ గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాల అన్న ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నా గ్రామాన్ని మండలాన్ని జిల్లాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే అన్ని సంక్షేమ పథకాలు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని పర్యటనకు భారీ బందోబస్తు



**నారాయణపేట, మే 9 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో మినీ స్టేడియంలో ప్రధాని సభకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలుగురు ఎస్పీలు నారాయణ పేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల ఎస్పీ, అదనపు ఎస్పీలతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జీపీ శెట్టి ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా నుండి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ భద్రతారమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా బందోబస్తు మొత్తం 11 సెక్టార్లుగా విభజించి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశలలో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు.

## మృతుల కుటుంబాలను ఆదుకోవాలి: సిపిఐ



**ఖమ్మం, మే 9 (నిఘా న్యూస్):** గుదిమళ్ల వద్ద యేటిలో పడి మృతి చెందిన పిల్లల కుటుంబాల ను ఆదుకోవాలని సిపిఐ విజ్ఞప్తి చేసింది. గురువారం ఈతకు వెళ్లి మృతి చెందిన లోకేష్, హరీష్, గణేష్ మృతదేహాలను సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, ఎస్.కె.జానిమియా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మృతుల కుటుంబాలను ఓదార్చారు. లోకేష్, హరీష్ల తల్లిదండ్రులు ఆముదాల చిరంజీవి, లక్ష్మి సిపిఐ నేతలను చూసి బోరున విలపించారు. చిరంజీవి ఆటో డ్రైవర్ గా ఏఐటియుసిలో చురుకైన కార్యకర్తగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ చిరంజీవి కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబమని అలాగే గణేష్ తల్లి బానోత్ కళావతి భర్త మృతి చెందిన కాయ కష్టం చేస్తూ కుమారున్ని చదివించుకుంటుందని అతనిపై ఆశలు పెంచుకుందని ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం అదుకోవాలన్నారు. ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకునేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలు, బంధువుల రోదనలతో ఆసుపత్రి మారుమ్రోగింది.

## బిజెపిలో భారీగా చేరికలు



**మేడ్చల్, మే 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా అధ్యక్షులు విక్రం రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ మోహన్ రెడ్డి సమక్షంలో మేడ్చల్ మండలం శ్రీరంగవరం గ్రామం లోని బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పార్టీలో చేరారు. మండల నాయకులు సద్ది రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రవీందర్ రెడ్డి, దాది వినోద్, యాడారం మల్లారెడ్డి, వీర్లపల్లి లక్ష్మణ్ గౌడ్, వెంకట్రాజు గౌడ్, మాజీ వార్డు సభ్యులు ముత్యంగారి రాములు రజక, రుక్మారెడ్డి(ఏ ఎఫ్ ఏ)అంజయ్య రజక (ఏ ఎఫ్ ఏ)మాదాసు శ్రీనివాస్ ముదిరాజ్ (సి ఆర్ పి ఎఫ్) దాది వెంకటేష్ ముదిరాజ్, పోలం మల్లేష్ యాదవ్, దుబ్బ అర్జున్ ముదిరాజ్, నల్లవల్లి యాదగిరి, తలారి జగన్, దాది అశోక్, తలారి చిరంజీవి, గోసుల రవీందర్, శ్రీపతి భానుప్రకాష్, పెరిక కరుణాకర్ సుమారు 50 మంది నాయకులు బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొర్వి పోచయ్య ముదిరాజ్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ లు జీడిపల్లి భూపాల్, మేకల దేవేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు జిన్నారం కృష్ణ, మొలుగు రవిచంద్ర, దాది రమేష్, నాగారం శ్రీశైలం, కొర్వి శ్రీకాంత్, తలారి ప్రవీణ్, దాది వెంకట్, మురళీ మోహన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు మద్దతుగా అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్ గురువారం గోల్నాక డివిజన్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తన సతీమణి మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

*-గోల్నాక, మే 9 (నిఘా న్యూస్):*

## ఓటు హక్కును వినియోగించు కోవాలి

### డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్



**హైదరాబాద్, మే 9 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్య దేశంలో ప్రజల తలరాతను మార్చే విలువైన ఆయుధం ఓటు అని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13వ తేదీన జరిగే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ప్రముఖ విద్యావేత్త జ్ఞానభారతి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్ రావు, దక్షిణ మండలం శాంతి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లయన్ జె.రామరాజు, శారద స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ సి.లక్ష్మణాచారిలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగ పరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ను గెలిపించాలని సిపిఐ ప్రచారం



**అబ్దుల్లాపూర్ మెట్, మే 9 (నిఘా న్యూస్):** భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గురువారం సిపిఐ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిది 12వ వార్డులోని పలు కాలనీలలో నాయకులు ఇంటింటికి తిరిగి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్ యేశాల నర్సింహా పుల్లయ్య, నారాయణ, వేణుగోపాల్ చారి కుర్మయ్య , అరుణ ప్రసాద్, కాశీ, నవనీత, బాలస్వామి పాల్గొన్నారు.

## బీరు బిర్యానీకి అమ్ముడు పోకండి

### ఓటు వినియోగంపై విద్యార్థుల అవగాహన ర్యాలీ




**సంగారెడ్డి, మే 9 (నిఘా న్యూస్):** భారత దేశ దశ దిశను మార్చే శక్తి అమూల్యమైన ఓటుకు ఉందని సంగారెడ్డి సంయుక్త సి బి ఎస్ సి పాఠశాల అధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల చే ఓటు విలువ పై అవగహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో కలక్టరేట్,చౌరస్తా, మోర్ సూపర్ మార్కెట్ ఐబీ ప్రాంతలో ఓటుపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం కల్పించిన విలువైన ఓటు ప్రగతి నిజాయితీ గల నాయకుని ఓటు వేయాలని తెలిపారు. ఒక్క ఓటు దేశ అభివృద్ధిని సూచిస్తుందని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కల్పించే బీరు బిర్యాని ఓటును అమ్మకోకూడని తెలిపారు. ప్రజలకు నిస్వార్థ సేవలు అందించే మంచి నాయకునికి ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ప్రస్తుత దేశ పరిస్థితుల్లో యువతకు ఉద్యోగాలు పరిశ్రమలు నెలకొల్పు పార్టీ నాయకులుకు ఓటు వేయాలని తెలిపారు. ఈ ఓటరు అవగహన ర్యాలీ పాఠశాల చిన్నారుల నృత్య కళాకారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంయుక్త స్కూల్ ఉపాధ్యయులు సిబ్బంది పాల్గొన్నారు.

## బలరాం నాయక్ ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం



**ఏటూరు నాగారం, మే 9 (నిఘా న్యూస్):** మహబూబా బాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించాలన్న మంత్రి సీతక్క ఆదేశాలతో ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఇంటింటా తిరుగుతూ విస్తృత ప్రచారం చేసి ఎంపీగా బలరాం నాయక్ ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహరావు, మాజీ వార్డు సభ్యులు రంజిత్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు పడిదల హనుమంతు కొప్పుల సరిత ఎల్లమ్మ, పోలే బోయిన గోపాల్, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చామర్తి కిషోర్, పాగ నాగరాజు జగజంపుల సమ్మయ్య ముతేష్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ బరిలో.. 27 మంది స్వతంత్ర అభ్యర్థులు



**అంబర్ పేట, మే 9 (నిఘా న్యూస్):** ఐదేళ్లకో మారు జరిగే లోక్ సభ, శాసనసభ, జిహెచ్ఎంసి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీలకు పోటీ ఇవ్వలేక పోతున్నారు. కొంతమంది స్వతంత్ర అభ్యర్థులు వరుసగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నా ఆశించిన ఓట్లను సాధించలేకపోతున్నారు. ఈ అభ్యర్థులకు నోటాకు వచ్చిన ఓట్లు కూడా రావడం లేదు. ఒక్కో స్వతంత్ర అభ్యర్థికి 100 నుంచి 500 లోపు ఓట్లు పోలవుతుండడంతో వారు డిపాజిట్లు కోల్పోతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో సికిం ద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి 45 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇందులో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు ఎక్కువ మంది బరిలో నిలిచారు. 27 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉండడం విశేషం. ప్రధాన పార్టీల నుంచి టికెట్లు రాని నేతలు స్వతంత్రులుగా( రెబల్) నామినేషన్లు వేస్తున్న చివరకు ఆయా పార్టీల అగ్ర నేతల బుజ్జగింపులతో పోటీ నుంచి తప్పుకుంటున్నారు. స్వతంత్ర అభ్యర్థులు చాలామంది ప్రజా సమస్యలపై గళమెత్తేందుకు పోటీ చేస్తున్న, మరికొందరు ఎన్నికలను సీరియస్ గా తీసుకోవడం లేదు. నామినేషన్ వేసి ప్రచారం చేయకుండా ఇంట్లో కూర్చుండడంతో 500 ఓట్లకే పరిమితం అవుతున్నారు. ఇదిలా ఉండగా ప్రధాన పార్టీలు తమ ప్రత్యర్థులను చిత్తు చేసేందుకు స్వతంత్ర అభ్యర్థులను బరిలోకి దించుతున్నారు. కుల, మతాల ప్రతిపాదికన ఓట్లను చీల్చి తమకు అనుకూలంగా మలచు కునేందుకు ప్రధాన పార్టీలు స్వతంత్రులను పావులుగా వాడుకుంటున్నాయి. అవతల పార్టీల అభ్యర్థుల సామాజిక వర్గం ఓట్లు చీలిపోయేలా చేసి తమ గెలుపు సులువయ్యేలా ప్రయత్నిస్తున్నాయి. అయితే ప్రధాన పార్టీలకు చెందిన గుర్తులకు దగ్గరగా పోలిన గుర్తులను ఎన్నికల సంఘం స్వతంత్ర అభ్యర్థులకు కేటాయిస్తుండడంతో వారికి భారీగా ఓట్లు పోలవుతున్నాయి. నిరక్షరాస్యులు, వృద్ధులు కొంత అయోమయానికి గురై సంబంధిత పార్టీకి కాకుండా స్వతంత్రులకు కేటాయించిన గుర్తుకు ఓటు వేస్తున్నారు.

# కేకే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



**గంభీరావుపేట, మే 9 (నిఘా న్యూస్):** గంభీరావుపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన సుమారు 200 మంది మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున మహిళలు చేరడం అభినందనీయమన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని దుయ్యబట్టారు. కేటీఆర్ ఈ ప్రాంత బిడ్డ కాదు కాబట్టే కాలేశ్వరం ఎత్తిపోతల పథకం తొమ్మిదవ ప్యాకేజీ ఆపి,10,11,12 ప్యాకేజీ పనులు పూర్తిచేసి నీళ్లు తీసుకుని వెళ్లారని అన్నారు. టిఆర్ఎస్ ను గద్దె దించిన ఘనత ప్రజలదేనని, ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి రాగానే ఉద్యోగాలు ఇస్తున్నామని, ఇచ్చిన మాట కోసం మడమ తిప్పని నాయకుడు రేవంత్ రెడ్డి అని, రాజ్యాంగాన్ని మారుస్తామని అన్న కేసీఆర్ ను ప్రజలే మార్చేశారని, బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తుందని, రాముని పెళ్లికి ముందే అయోధ్య అక్షింతలు పంచి ఇప్పుడు వచ్చి అక్షింతలు వచ్చాయా రాముని ఫోటో వచ్చిందా అని సంజయ్ అడగడం, దేవుని పేరు చెప్పి ఓట్లు అడగడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు హమీద్ పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, బీసీ సంఘం రాష్ట నేత పర్శ హన్మాండ్లు ఎడబోయిన ప్రభాకర్ మల్యాల రాజ్ వీర్ నుశ్రత్ జంగం రాజు మండల నాయకులతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీగా వంశీ కృష్ణను గెలిపించండి

### ఎంపిటిసి అజయ్ పాల్ రెడ్డి

**ధర్మపురి, మే 9 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నర్సింగాపూర్ గ్రామంలో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పత్తిపాక ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎంపీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ పథకం తీసుకువచ్చి కూలీలకు ఆర్థిక భరోసా కల్పించిందని తెలిపారు. కూలీలు, వ్యవసాయ కూలీలకు వంద రోజులు ఉపాధి పని కల్పించి భరోసా ఇచ్చిందన్నారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఎంపీగా గెలిపించాలని కూలీలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను తూచా తప్పకుండా అమలుచేస్తుందని తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్ ప్రాజెక్టు త్వరలో చేపడతామని ఇటీవల జరిగిన జనజాతర సభలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిండు సభలో ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని ప్రకటించారని తెలిపారు. ఆగస్టు15లోపు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగిందని వివరించారు.దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగడం బీజేపీకి సరికాదన్నారు.గత పదేళ్లు కేంద్రంలో బీజేపీ,రాష్ట్రంలో కేసీఆర్ పాలించి ప్రజలకు చేసిందేమిలేదన్నారు.మే13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతిగుర్తుకు ఓటువేసి వంశి కృష్ణ కు ఎంపీగా అవకాశం కల్పించాలని కూలీలను కోరారు.



మల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ కి మద్దతుగా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గంధం మహిపాల్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బద్దం గంగారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని కనకయ్య, కార్యనిర్వహక అధ్యక్షులు స్వర్గం భూమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అరుకొంతం స్వామి రెడ్డి,సూరకంటి మల్లారెడ్డి, కుంటాల సంతోష్, గుండేటి ఆంజనేయులు, నర్సయ్య, గోపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి,గుండా రవీందర్ రెడ్డి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రతి పౌరుని వజ్రాయుధం




**తప్పనిసరిగా వినియోగించుకోవాలి: డిసి మారుతి దివాకర్**

**గోల్నాక, మే 9 (నిఘా న్యూస్):** ఓటు అనే ఆయుధంతో సమ సమాజాన్ని నిర్మించుకోవాలని జిహెచ్ఎంసి సర్కిల్-16 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ అన్నారు. గురువారం గోల్నాక డిఎన్ సేవా సమితి అధ్యక్షుడు డిఎన్ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు ఓటర్లకు అంబలిని పంపిణీ చేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఓటు హక్కు అనేది రాజ్యాంగం మనకు ఇచ్చిన వజ్రాయుధమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సెలవు దినమని ఎవరు పోలింగ్ లో పాల్గొనకుండా ఉండరాదని,అందరూ ఓటింగ్ లో తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ప్రతి ఒక్కరు ఓటింగ్ లో పాల్గొనేలా ప్రోత్సహించాలని, ఓటింగ్ శాతాన్ని వందకు వందశాతం పెంచాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు డిసి చెప్పారు. నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు, మంచినీరు, మజ్జిగను ఓటర్లకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ ముదిరాజ్, సేవా సమితి సభ్యులు కృష్ణ, జెల్కం సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి 3వ వార్డు కౌన్సిలర్ జాకట దేవరాజ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తోటకూర జంగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన సుమారు 50 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

*-మేడ్చల్, మే 9 (నిఘా న్యూస్):*

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు



**మేడ్చల్, మే 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 15వ వార్డు కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్, 23 వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తోటకూర జంగయ్య యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలకుర్తి రాఘవేందర్ గౌడ్,మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ జాకట దేవరాజ్,పెంజర్ల స్వామి యాదవ్,నడికొప్పు నాగరాజు ముదిరాజ్ (చాపరాజు),బత్తుల శివ కుమార్ యాదవ్,వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,బత్తుల మధుకర్ యాదవ్,సాటే నరేందర్ వంజరి,పానుగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మే 9 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి భారీ మెరిటీ తీసుకొచ్చేలా ప్రతి ఒక్కరు సైనికుడిలా పని చేసి గెలిపించుకోవాలని ఆయనకార్యకర్తలుసూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో.. మద్యం షాపులు బంద్

### కలెక్టర్ ఇలా త్రిపాటి



**ములుగు, మే 9 (నిఘా న్యూస్):** ములుగు జిల్లాలో ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరగాలన్న నేపథ్యంతో జిల్లాలో ఎలాంటి అవాంఛ నీయమైన సంఘటనలు జరగకుండా మే 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మద్యం షాపులను మూసివేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జూన్ 4వ తేదీన కూడా మద్యం దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు.

## కాసాని గెలుపు కోసం విస్తృత ప్రచారం



**బాలాపూర్, మే 9 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి కోరారు. ఆయన గురువారం కాసాని కోడలు, కార్యకర్తలతో కలిసి అల్మాస్ గూడ 3వ డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, పేదలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ తమ అభ్యర్థి కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మల్గారి శ్రీపాల్ రెడ్డి, మాల్గారి ఉపేందర్ రెడ్డి, రెండవ డివిజన్ అధ్యక్షుడు గణేష్ పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# వైసీపీతోనే శిష్టకరణాలు: అనూష పట్నాయక్

**శ్రీకాకుళం, మే 9 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో మళ్ళీ వైయస్ఆర్ సిపి ప్రభుత్వం వచ్చి జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావటం ద్వారా రాష్ట్రం ప్రగతి సాధిస్తుందని, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ కే.అనుష పట్నాయక్ అన్నారు. గురువారం శ్రీకాకుళంలో వైయస్ఆర్ పార్టీ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్ళు గా భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలన అందించారనీ అన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మన శిష్టకరణాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయిలో పదవి కల్పించారని తెలిపారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా లో ముగ్గురు ఎంపి స్థానాలకు పోటీ చేస్తున్న అనూష పట్నాయక్ మాట్లాడుతూ దివంగత ముఖ్య మంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి హయంలో శిష్ఠ కరణ కులాన్ని బి సి జాబితాలో చేర్చారన్నారు. జగన్ మోహన్ రెడ్డి శిష్ఠ కరణలను ఓబీసి జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున సంపూర్ణ సహకారం అందిస్తున్నారు అని తెలిపారు. ఈ నేపథ్యం లో శిష్ఠ కరణలు వై ఎస్ కుటుంబానికి సంఘీభావంగా ఉండాలన్నారు. గుమ్మ తనూజ రాణి,పెరడ తిలక్, బొత్స ఝాన్సీ వైసీపీ ఎంపి అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు,వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిలు గా పోటీ చేస్తున్న ధర్మాన



ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి, సిదిరి అప్పలరాజు అందరికీ వారికి మనం పూర్తి మద్దతు ఇస్తూ మన శిష్టకరణ సామాజిక వర్గం తోడుగా ఉంటూ అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరక్టర్లు వంద్రాగి అరుణ కుమారి, సదాశివం కృష్ణ, ఉరిటి అప్పారావు, రాష్ట్ర శిష్ఠకరణ అధ్యక్షులు కె యస్ మహంతి, అఖిల భారత శిష్ఠ కరణ అధ్యక్షులు బెనర్జీ , పార్టీ నాయకులు శివం జ్యోతి, శ్రీనివాస్, శ్రీకాకుళం కుల సంఘం నాయకులు, వైసీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా కార్యదర్శిగా గుండె నాగార్జున



**బాలాపూర్, మే 9 (నిఘా న్యూస్)ం:** రంగారెడ్డి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చ కార్యదర్శిగా బాలాపూర్ కు చెందిన గుండె నాగార్జునను నియమించినట్లుగా ఆ పార్టీ ఎస్సీ మొర్చా అధ్యక్షులు జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండుసార్లు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించడానికి అవకాశం ఇచ్చి ఇప్పుడు రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా నియమించిన జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులకు, సహకరించిన రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి వన్నెతెచ్చేలా నా వంతు కృషి చేసి పార్టీ మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.

## ఎన్టీపీసీలో పోలీసుల కవాతు



**గోదావరి ఖని, మే 9 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు గురువారం గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ ఆధ్వర్యంలో రామగుండం సీఐ అజయ్ బాబు, ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్సై ఎస్ సతీష్, ఎన్టిపిసి పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల యుక్తంగా ఎన్టిపిసిలోని మేడిపల్లి నుండి టిటిఎస్ గేట్ ఆర్టిఎ ఆఫీస్ వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసిపి మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ప్రజలందరూ సహకరించాలని, ఎవరైనా ఎన్నికల కోడ్ ని ఉల్లంఘించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని సూచించారు.

## గోల్నాక సాయి ఆలయంలో అన్నదానం



**గోల్నాక, మే 9 (నిఘా న్యూస్):** గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయి భక్తులు రజిని, బిందు శ్రీ, ఆధ్యశ్రీ, అనుదీప్, నరేందర్, లావణ్య, నక్షత్రలా ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు రామరాజు, మేనేజర్ గోవిందరాజు, నారాయణ ముదిరాజ్, అంజలి దేవి, సర్వేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు రామరాజు మాట్లాడుతూ గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ లో ప్రతి గురువారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించాలనుకునే వారు మేనేజర్ గోవిందరాజు (9032645953)ను సంప్రదించాలని ఆయన కోరారు.

## బహుజనులకు రాజ్యాధికారం కావాలి



**విశాఖపట్నం, మే 9 (నిఘా న్యూస్):** రాష్ట్రాన్ని ఎల్లకాలం అగ్రకులాలైన కమ్మలు, రెడ్లు పరిపాలన కొనసాగించాలా భహు జనులు కూడా ఈ సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యాధికారం పొంది సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఇండియా ప్రజాబంధు పార్టీ జాతీయ నాయకులు అందుకూరి విజయభాస్కర్ కోరారు గురువారం విశాఖలో మీడియాతో మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం రావాలన్న ఆశయంతో తమ పార్టీ పని చేస్తుందన్నారు.

## లింగన్నపేటలో బిజెపి ప్రచారం



**గంభీరావుపేట, మే 9 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో భూత్ అధ్యక్షుడు బోదాసు స్వామి ఆధ్వర్యంలో మహిళలతో కలిసి బండి సంజయ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు.

## అవకాశవాదులు అవినీతిపరులను ఓడించండి



### ప్రజా సమస్యలపై పోరాడే జహాంగిర్ ను గెలిపించండి

**మోత్కూరు, మే 9 (నిఘా న్యూస్):** తమ ఆస్తుల రక్షణ,డబ్బు సంపాదన, పదవుల కోసం పార్టీలను మారే అవకాశ వాద రాజకీయ నాయకులను ఓడించి, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న సిపిఎం పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగిర్ ని గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలను కోరారు. గురువారం మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో ఎంపీ అభ్యర్థి జాహంగిర్ ని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి గెలచిన నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాలే తప్ప ప్రజలకు చేసిందేమి లేదని, డబ్బులతో ప్రజలను మభ్యపెట్టి గెలచిన నాయకులు తమ ఆస్తుల రక్షణ,వ్యాపారాలు,డబ్బు సంపాదన తప్ప,ప్రజల కోసం పనిచేసిన పరిస్థితి లేదని అధికారం,కాంట్రాక్ట్ ల కోసం అనేక పార్టీలు మార్చి పదవే పరమావాదిగా నీతి మాటలు చెపుతూ,డబ్బు మూటలతో మాయమాటలతో ప్రజల ముందుకు వస్తున్న అవకాశవాదులను ప్రజలు గమనించి ఓడించాలని అన్నారు.ప్రజల మధ్యన ఉంటూ ప్రజల కోసం పనిచేస్తూ,ప్రజా సమస్యలే వ్యాపకంగా గత ముప్పై ఐదు సంవత్సరాలుగా ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ,పార్టీ ఆశయం కోసం పనిచేస్తున్న ప్రజా నాయకుని ప్రజలు గుర్తించి ఆదరించాలని ప్రజా సమస్యలు పార్లమెంట్ లో వినిపించేందుకు జహంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, సీనియర్ నాయకులు పసునూరి చంద్రా రెడ్డి,ఎన్నం వెంకట్ రెడ్డి,పానుగుల రమేష్, దడిపల్లి ప్రభాకర్ మెండు శేఖర్ రెడ్డి,చింతకింది సోమరాజు వెంకటమ్మ,కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల అభివృద్ధి కూటమి గెలుపుతోనే సాధ్యం



**విశాఖపట్నం, మే 9 (నిఘా న్యూస్):** భీమిలి నియోజకవర్గము లో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ సమన్వయకర్త కిరణ్ కుమార్ శర్మ అధ్యక్షతన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమములో ముఖ్య అతిథులు గా పాల్గొన్న కూటమి పార్లమెంట్ అభ్యర్థి భరత్,భీమిలి నియోజక వర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ మాట్లాడుతూ దేశములో మొట్టమొదటిసారిగా బ్రాహ్మణ జాతి అభివృద్ధికి కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుంది అన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో లో కూడా బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇచ్చా మన్నారు. రేపు అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణుల హక్కులను కాపాడుతూ వారి అభివృద్ధికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. కార్య క్రమములో బ్రాహ్మణ ప్రముఖులు సుసర్ల హరి,పరిమి నాగేంద్ర, పురుషోత్తమరాజు, రామశాస్త్రి, బాబీ, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు అర్చక పురోహిత సంఘ సభ్యులు అధికార్ల కాళిదాసు, సుదీర్, బాలు శర్మ, కృష్ణశర్మ, నేరెళ్ల కామేశ్వర శర్మ, శివగణేష్, విస్సు,నాగశాస్త్రి రాఘవన్,పట్నాల ప్రసాద్,రేజేటి నరసింహమూర్తీ,గరిమెళ్ల శ్రీకాంత్ గన్నవరపు సంజయ్ రీజేటి గురునాథ్ శర్మ మొదలైనవారు పాల్గొన్నారు.

## ధర్మపురిలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



### ఎంపీగా వంశీకృష్ణను గెలిపించాలి

**ధర్మపురి, మే 9 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం,గొల్లపల్లి, పెగడపల్లి మండలాలలో గురువారం ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కలిసి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు గజమాల వేసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బీఆర్ఎస్,బీజేపీ పార్టీ నాయకుల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పెద్దపల్లి నుండి ఎంపీగా వంశీకృష్ణను గెలిపించి రాహుల్ గాంధీకి కానుకగా ఇవ్వాలని మంత్రి కోరారు.రాహుల్ గాంధీ ఇచ్చిన పంచ న్యాయాలను అమలు చేసి తీరుతామన్నారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వంశిని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు కాంపెల్లి రాజేశం, మాజీ ఎంపీపీ కొడారి.అంజయ్య,మాజీ విఎస్ఎస్ చైర్మన్ దేవి జనార్ధన్, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నర్సింహులు,సీనియర్ నాయకులు కాడే సూర్యనారాయణ, ఎంపీటీసీ బజ్జం అజయ్ పాల్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు గంధం మహిపాల్,పట్టణ శాఖ అధ్యక్షులు కరాటే వేణు,దేవి లావణ్య,కాంగ్రెస్ పార్టీ పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి, నాయకులు కోయడ రవీందర్ గౌడ్, వేణు మాధవ్, ఓరేం చిరంజీవి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



లోక్ సభ ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిజెపి సీనియర్ నేత అడికే రాజు ఓటర్లను అభ్యర్థించారు.ఈ మేరకు సర్కిల్ పరిధి మైలార్దేవపల్లి డివిజన్ లక్ష్మీగూడ,బాంబే కాలనీ,బృందావన్ కాలనీలలో ఇంటింటీ ప్రచారం నిర్వహించారు.

*-రాజేంద్రనగర్, మే 9 (నిఘా న్యూస్):*

## నమ్మక ద్రోహి కడియం

### ఉద్యమకారుడు మారేపల్లిని గెలిపిద్దాం

### మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, మే 9 (నిఘా న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం పాలకుర్తి మండల పరిధిలోని బొమ్మెర గ్రామం బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కార్యకర్తలు ఎవరు బయపడవద్దు ఏ ఆపద వచ్చిన నేను మీ ముందు ఉంటా అన్నారు, కడియం శ్రీహరి ఒక నమ్మక ద్రోహి, రాజకీయంగా నేను కడియంకి భవిష్యత్ని ఇస్తే నన్ను విమర్శించడానికి సిగ్గు ఉండాలి.అందరం కూడా కలిసి కట్టుగా పని చేస్తే వరంగల్ ఎంపీ సీటు మనదే,కష్ట పడే ప్రతి కార్యకర్తకి మంచి భవిష్యత్ ఉంటది, ఎలాంటి మోస పూరిత హామీలకు మోసపోకండి, కాంగ్రెస్ చేసిన మోసపూరిత హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాల్సిన అవసరం ఉంది అని పార్లమెంట్ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసి వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

## అంగడి బజార్ లో కాంగ్రెస్ ప్రచారం



**మోత్కూరు, మే 9 (నిఘా న్యూస్):** మోత్కూర్ మున్సిపాలిటీ టౌన్ లోని 9వ బూత్ అంగడి బజార్,గడి బజార్,ఆంజనేయుల గుడి ప్రాంతం, మసీద్ ప్రాంతం లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం జరిగిన ప్రచారంలో బూతు ఎన్ రోలర్ అవిశెట్టి రాజు, సీనియర్ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖాజామియా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అవిశెట్టి కిరణ్ కుమార్,సోషల్ మీడియా టౌన్ కన్వీనర్ పాలోజు శేఖరా చారి, కోమటి మత్స్య గిరి,సీనియర్ క్రియాశీల పార్టీ నాయకులు కొప్పుల సోమిరెడ్డి,బుర్ర నర్సయ్య గౌడ్,కొప్పుల ఎర్ర సోమిరెడ్డి,ఆది నర్సింహ,అవిశెట్టి నాగరాజు,పిట్టల బాలయ్య చిరబోయిన కొమురయ్య,జంగా సతీష్,యూత్ నాయకులు ఎడ్ల రఘు,బిసు రాహుల్,అఖిల్,సిపిఐ పార్టీ నాయకులు తాడూరి వెంకట్ నర్సయ్య,గొలుసుల యాదగిరి,గంగాదేవి చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటలను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ప్రచారం



**నాచారం, మే 9 (నిఘా న్యూస్):** నాచారం పరిధిలోని రాఘవేంద్ర నగర్ లో కేంద్రంలో మూడోసారి ప్రధానమంత్రి మోడీ గెలుపుకై, మల్కాజ్గిరిలో పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి, బూత్ కో ఆర్డినేటర్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ మాజీ శాసన సభ్యులు బేతి సుభాష్ రెడ్డి, పద్మారెడ్డి, రవీందర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్,మోహన్ రెడ్డి, బూత్ కో ఆర్డినేటర్ లు యోగేశ్వర్ రెడ్డి, గోపి, బూత్ అధ్యక్షులు క్రాంతి కుమార్, వెంకట్ నాయక్, అనిత రెడ్డి, మంజుల వాణి ఇతర నాయకులు పాల్గొన్నారు.



అంబర్ పేట నియోజకవర్గం మైనార్టీ సమావేశం క్రౌన్ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొని సికింద్రాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సమావేశంలో మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఇంచార్జ్ దాసోజు శ్రవణ్, కార్పొరేటర్లు విజయకుమార్ గౌడ్, పద్మ వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, మే 9 (నిఘా న్యూస్):*

## ప్రశ్నించే గొంతుకకు పట్టం కడుదాం

### టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు



**గంభీరావుపేట, మే 9 (నిఘా న్యూస్):** ఉద్యమకారుడైన కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం జగదాంబ తండా గ్రామంలో ఉపాధి కూలీలకు కలిసి కారు గుర్తుకు ఓటేసి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, కొమిరి శెట్టి లక్ష్మణ్ గంధ్యడపు రాజు గడ్డి హరీష్ అంబర్ నాయక్ లతో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో ఈటల భారీ రోడ్ షో

### రాజన్న గెలుపు ఖాయం: కార్పొరేటర్ కళ్లెం



**హయత్ నగర్, మే 9 (నిఘా న్యూస్):** సమీపిస్తున్న పార్లిమెంట్ ఎన్నికలు. రాష్ట్రంలో వాడీ వేడిగా ఎన్నికల ప్రచారం. రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం. అదే వరుసలో హాయత నగర్ డివిజన్ బాజాపా పార్టీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్లిమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపుని కాంక్షిస్తూ భారీ రాడ్ షో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బైకులు వాహనాలతో స్వాగతం పలకడమే కాక, ఈటెల వెంట ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ వారీ కార్పొరేటర్లు సీనియర్ భాజాపా నాయకులు పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తదితర నేతలు స్థానిక పప్రజాలు పెద్దఎత్తున కదిలి వచ్చారు.

## దేవరుప్పుల వీవర్స్ సెల్ అధ్యక్షుడిగా నల్ల యాదగిరి



**దేవరుప్పుల, మార్చి 9 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీవర్స్ సెల్ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ చేతుల మీదుగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ వీవర్స్ సెల్ అధ్యక్షుడుగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ నాయకుడు నల్ల యాదగిరికి నియామక పత్రం అందజేసిన జనగామ జిల్లా వీవర్స్ సెల్ అధ్యక్షుడు సామల పరమేశ్వర్. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన ఎంఎల్ఏ యశస్విని రెడ్డికి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డికి, మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి మాట్లాడుతూ మండలంలో ఉన్న పద్మశాలి కులస్తుల సమస్యలు తెలుసుకుని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, పద్మశాలిలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని కడియం కావ్యకు గంప గుత్తగా ఓట్లు వేసిభారీమెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందుల భాస్కర్, కాముని శ్రీనివాస్, గుమ్మడవెల్లి శ్రీను, రచ్చ నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరికలు



**కొత్తగూడెం, మే 9 (నిఘా న్యూస్):** లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీకి చెందిన లగడపాటి రమేష్ చంద్, తేలిక పుల్లయ్య, గంపల రవీందర్, సుజాతనగర్ మండలం కోమటిపల్లి గ్రామపంచాయతీకి చెందిన మూడ్ భీమ్లా, కొర్ర శ్రీను, బాబూలాల్, కొత్తగూడెం మున్సిపాలిటీ 28, 30వ వార్డులకు చెందిన దాసరి శ్రీను, జె శ్రీనివాస్, తాడూరి రుక్మిణి, కోరి దేవి, సాగరపు వెంకటలక్ష్మి నేతృత్వంలో మూడు ప్రాంతాలకు చెందిన 130 కుటుంబాలు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సమక్షంలో గురువారం 'శేషగిరిభవన్'లో జరిగిన సమావేశంలో సిపిఐలో చేరారు, వీరికి పార్టీకండివా కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని నాయకులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవలందించే పార్టీలనే ప్రజలు ఆదరిస్తారని, సిపిఐ సేవలను గుర్తించి ఇటీవల వందలాదిమంది వివిధ పార్టీల నుంచి సిపిఐలో చేరారని, వారి నమ్మకానికి అనుగుణంగా సమస్యల పరిస్కారంకోసం కృషిచేస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిస్కారమే సిపిఐ ఏకైక అజెండా అని అందుకోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జక్కుల రాములు, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతు సాయికుమార్, తాళ్ల వెంకటేశ్వర్ రావు, యూసఫ్, బానోత్ గోవిందు, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, రత్నకుమారి, భూక్యా శ్రీను, మంగియా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కావాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలి

- రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని



**దేవరుప్పుల, మార్చి 9 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, సీతారాంపురం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాడవాడలా ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలను ఓటునభ్యర్థించిన పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ముందుగా గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారిని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అందరికీ అందేలా చేసే బాధ్యత నాదని, మీ అందరిని కాపాడుకునే బాధ్యత మాదని, వచ్చే నెల ఆగస్ట్ 15 లోపు రైతులందరికీ కచ్చితంగా రుణమాఫీ చేసే బాధ్యత సిఎం రేవంత్ రెడ్డిదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు చేసిందని, సిఎం రేవంత్ రెడ్డి ఎక్కడా కూడా వెనుకడుగు వేయకుండా ఆరు గ్యారెంటీలను అందరికీ అందేలా చేసిండని, బిజేపీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తారని, ఓటు హక్కును రద్దు చేస్తారని, దేశ భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని, మహిళలకు రక్షణ కావాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెలా రతన్, మాజీ సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల సురేష్ బాబు, కాసారపు ధర్మారెడ్డి, ఓడపెల్లి రవీందర్, దావేర అనిల్, బోనగిరి యకస్వామి, ఎస్సి, బిసి సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు, కాడబోయిన గణేష్, తోటకూరి పాండు కృష్ణ, నిరంజన్ రెడ్డి, రాజేందర్, జహంగీర్, యాదగిరి, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయని కాంగ్రెస్ ను నమ్ముదామా..?

### భైంసాలో జరిగిన రోడ్ షో లో కేటీఆర్



**భైంసా, మే 9 (నిఘా న్యూస్):** పట్టణంలోని లోని మున్సిపల్ చౌరస్తాలో పాల్గొని ప్రసంగించిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 5 నెలల కింద కేసీఆర్ ఇక్కడికి వచ్చారు. కాంగ్రెస్ ను నమ్మి మోసపోవద్దని అప్పుడు కేసీఆర్ చెప్పారు. ఐదు నెలల్లో కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందో చూశారు కదా కరెంట్ కోతలు ఉన్నాయా రేవంత్ రెడ్డి అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిండు. మొన్నటి ఎన్నికల్లో ఇక్కడ మనం సరైన వ్యక్తులకు అవకాశం ఇవ్వలేక పోయాం. మన పార్టీ నుంచి వెళ్లిపోయిన వాళ్లు పోనివ్వడి. చెత్తంతా పోతోంది. బీజేపీ వాళ్లు ఏమైనా అంటే నమో అంటారు. నమో అంటే నరేంద్రమోడీ కాదు నమ్మించి మోసం చేసే వ్యక్తి. పదేళ్లలో దేశానికి గాని ఆదిలాబాద్ కు గానీ ప్రధాని ఒక్క పనిచేయలే. ఆదిలాబాద్ లో సీసీఐ ను ఓపెన్ చేయలే. బీజేపీ ఎంపీ ముధోల్ తాలుకాలో ఒక్కటంటే ఒక్క పని చేయలే. 2014 మోడీ చాలా హామీలిచ్చిండు. 15 లక్షలు అందరి అకౌంట్లో వేస్తా అన్నాడు. రైతుల ఆదాయం డబుల్, అందరికీ ఇళ్లు, ఇంటింటికి నల్లా అని చాలా చెప్పాడు. కానీ చెప్పిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. పదేళ్లలో చేసిన పని ఏందయ్యా అంటే మేము గుడి కట్టినం అంటారు. మరి కేసీఆర్ వెయ్యేళ్లు నిలిచిపోయేలా యాదాద్రి గుడిని కట్టలేదా, ఒక్క యాదాద్రి గుడి మాత్రమే కాదు. ఆధునిక దేవాలయాలైన సాగునీటి ప్రాజెక్ట్ లు కూడా కట్టిండు. పదేళ్లు ప్రధానిగా పని చేసిన మోడీ ఒక్క బడి కట్టలే, గుడి కట్టలే, కొత్త కాలేజ్ ఇవ్వలే, ఓ ప్రాజెక్ట్ కట్టలే చేసిన పనులు చెప్పుకునే పరిస్థితి లేదు బీజేపీకీ అందుకే దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఏమన్న అంటే జై శ్రీరాం అంటారు. శ్రీరాముడు అందరి వాడు. దేవుళ్లు బీజేపీకి చెందిన వాళ్లు కాదు. రాముడు మర్యాద పురుషుడు రాజధర్మం పాటించాలని చెప్పాడు. మోడీ మాత్రం గుజరాత్ కు వేల కోట్లు ఇస్తాడు. తెలంగాణ కు బుడ్డ పైసా కూడా ఇవ్వడు. దేవుడి పేరు చెప్పి అదానీకి, అంబానీకి దోచిపెట్టే సన్నాసులకు బుద్ధి చెప్పాలె.

# కాంగ్రెస్ గెలుపు కోసం శ్రీలత నాయక్ పాదయాత్ర



**మేడిపల్లి, మే 9 (నిఘా న్యూస్):** భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికై, బడుగు బలహీన వర్గాల ప్రజలు, కులాల అతీతంగా, మతాల అతితంగా అందరూ ఈ దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని దృఢ సంకల్పంతో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఛేపట్టారు. భారత దేశ ప్రజలు రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని కోరుకుంటున్నారని, ఈ దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబంకు అండగా నిలబడడానికి మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనను మెచ్చి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నిర్ణయించుకున్నారు. దాంట్లో భాగంగా పీర్జాదీగూడ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ రాబోతుందని కార్పొరేషన్ లోని రెండో వార్డు లోని ఈస్ట్ కమలానగర్ , ఎస్వీ కాలనీ, సాయి నగర్ కాలనీలలో గురువారం పి ఎం సి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు, రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీలత నాయక్ ఆధ్వర్యంలో భారీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా మహిళ పోటీ చేస్తున్నది కాబట్టి మహిళలందరూ తప్పక సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి నందిత గౌడ్, మహిళవర్కింగ్ ప్రెసిడెంట్ శారద గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రకాష్, ఆకుల రాజు, యూత్ నాయకులు సోమేశ్, సీనియర్ నాయకులు యాది రెడ్డి, మహిళా నాయకురాలు నిర్మల, స్వాతి, అరుణ, యశోద తదితరులు పాల్గొన్నారు.

### మధిరలో బిజెపి రోడ్డు షో..

# బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు






**మధిర, మే 9 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం ప్రజలు ఒక్క సారి బిజెపికి అవకాశం కల్పించాలని బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కోరారు. గురువారం రాత్రి మధిరలో జరిగిన రోడ్ షోలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతంలో ఖమ్మం ఎంపీగా గెలుపొందిన వ్యక్తులు ఎవరూ ఖమ్మం అభివృద్ధి గురించి పట్టించుకోలేదున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లను గెలిపిస్తే వారు స్వంత లాభాల కోసం, కుటుంబీకుల కోసం పనిచేస్తారు తప్ప, ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం, ప్రజల కోసం ఆలోచించరన్నారు. కనీసం వారికి ఆలోచించే టైం కూడా లేదన్నారు. ఇక్కడ పుట్టిన బిడ్డను కాబట్టి ఇక్కడ సమస్యలు తెలుస్తాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారత దేశంను ప్రపంచంలోనే మంచి దేశంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి పబ్బం గడుపుకుందని, మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలన్నారు. 600 సంవత్సరాలు అయోధ్య కల సహకారం చేసిన మహానాయకుడు నరేంద్ర మోడీ అన్నారు. మనకి ఏ అవసరాలు ఉన్నా తీర్చడానికి మోడీ ఉన్నారన్నారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈసారి ఖమ్మం చరిత్ర సృష్టించబోతుందని, మీరందరూ చైతన్యవంతులు కాబట్టి కాంగ్రెస్ మోసగాళ్లకు బుద్ధి చెప్పి మన అభివృద్ధికి మనం ఓటు వేసుకుందాం అన్నారు. ఈవీఎం బ్యాలెట్ లో నాల్గో నంబర్ మీద ఓటేసి కమలం గుర్తు కు ఓటు వేసి నన్ను గెలిపించి ఢిల్లీకి పంపించాలని కోరారు. అగ్ర కులాలకు 10 శాతం రిజర్వేషన్ ను గత ఎన్నికల సమయం లో ప్రధానమంత్రి మోడీ ఇచ్చారని గుర్తు చేశారు. అలా%శీ%టి వ్యక్తి రిజర్వేషన్ రద్దు చేస్తారని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, పెరుమాళ్ళపల్లి విజయ్ రాజు చిలువేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, మర్శకట్ల స్వర్ణకర్ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పాడేరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్ల మణి ఆధ్వర్యంలో ఆదివాసి గిరిజన ప్రాంతాలలో గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో మాజీ జడ్పిటిసి, సర్పంచులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

*-పాడేరు, మే 9 (నిఘా న్యూస్):*

## మా దుకాణాలను కూల్చింది ఎవరు..?

### మున్సిపల్ అధికారులు సింగరేణి యాజమాన్యం కూల్చలేదని అంటున్నారు

### దుకాణాల కూల్చివేతలపై హైకోర్టు స్టే

### ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతనే దుకాణాలను తొలగించాలి



**గోదావరి ఖని, మే 9 (నిఘా న్యూస్):** తమకు ప్రత్యామ్నాయం చూపించిన తరువాతనే దుకాణాలను తొలగించాలని చిరు వ్యాపార దుకాణదారులు కోరారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోదావరిఖని గర్ల్స్ హైస్కూల్ రోడ్డు ప్రక్కన ఓల్డ్ అశోక థియేటర్ ప్రహారీ గోడ ఆనుకొని 20 మంది చిరు వ్యాపార దుకాణాలు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. గత 40-50 సంవత్సరాలుగా దుకాణాలను ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ క్రమంగా ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు చెల్లిస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం అప్పటి మున్సిపల్ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు వెడల్పులో భాగంగా దుకాణాలకు సంబంధించిన రూములు సుమారు 75 శాతం మేర కోల్పోవడం జరిగిందన్నారు. మిగిలిన 25 శాతంస్థలంలోచిన్నరూములునిర్మించిదుకాణాలు నిర్వహించుకున్నామని, దుకాణాలకు 2009లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ ద్వారా మాకు పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి మేము, మా కుటుంబసభ్యులముసాఫీగాదుకాణాలపైఆధారపడిజీవనం సాగిస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా మార్చి 26న మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇతరులు మా దుకాణాల వద్దకు పచ్చి ఎలాంటి నోటీసులుఇవ్వకుండామమ్మల్నిఖాళీచేయాలని, లేనిఎడల బలవంతంగా కూల్చివేస్తామని బెదిరిస్తున్నారని, దీంతో చిరు వ్యాపారాలు చేసుకునే దుకాణాలు కోల్పోయి మేము, మా కుటంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని అవేదన వ్యక్తం చేశారు. దీంతో న్యాయం కోరుతూ మేము హైకోర్టును ఆశ్రయించి కేసు దాఖలు చేశామని, మా అభ్యర్థనను మన్నించి హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వును జారీ చేయడం జరిగిందని తెలిపారు. అటు సింగరేణి, ఇటు మున్సిపల్ అధికారులు కూలగొట్టలేదు అంటున్నారని, మరి ఎవరు కూలగొట్టారని, అసలు ఆ అదృశ్య వ్యక్తులు ఎవరని ప్రశ్నించారు. ఈ సమావేశంలో గాదె రాందాస్, రాజ్ కుమార్, కొండపాక సత్యనారాయణ, షేక్ అయూబ్, ఉపేందర్, కోటేశ్వర చారి, సురేష్, ప్రభాకర్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



**వలిగొండ, మే 9 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం 35 సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయంగా పోరాడుతున్న ప్రజా నాయకుడు సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ఓటర్లను కోరారు. గురువారం మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఉన్నత చదువులు చదివిన ఉద్యోగాలు వెతుక్కోకుండా వచ్చిన ఉద్యోగాలను పక్కకు పెట్టి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా విద్యార్థి, యువజన సమస్యలతో పాటు ప్రజా సమస్యల కోసం తన జీవితాన్ని అంకితం ఇచ్చి పనిచేస్తున్న పేదలబిడ్డ జహంగీర్ ఎన్నికల్లో పార్లమెంట్ కు పోటీ చేస్తున్నారని ప్రజలందరూ నిరంతరం ప్రజల కోసం పనిచేసే పేదల అభ్యర్థి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ రద్దు చేసే కుట్రలు చేస్తుందన్నారు ఈ చట్టం వల్ల పనులు లేని అనేక పేద కుటుంబాలకు ఉపాధి దొరుకుతుందని పేదల నోటికాడి ముద్దను లేకుండా చేయాలని కుట్ట చేస్తున్న బిజెపిని ఈ ఎన్నికల్లో ఓడించాలని, ఉపాధి హామీ చట్టరక్షణకై పోరాడే ఏకైక సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జహంగీర్ ఈ ప్రాంత అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు నడిపారని మూసి జల కాలుష్య నివారణకై మూసీ ప్రాంతంలో గోదావరి జలాల సాధనకై స్థానిక పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, భూమి లేని పేదలకు భూమి పంచాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాల సాధన డిమాండ్ తో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. అందుకే ప్రజల కోసం పోరాడే అభ్యర్థిని గెలిపిస్తే నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తారని ఈ ఎన్నికల్లో ప్రజలందరూ ఒకసారి ఆలోచించి సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల నాయకులు ఏటెల్లి నర్సింహ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాచమల్ల అంజయ్య, లింగమ్మ, రేణుక, భూపతి పద్మ, వల్లమల్ల పావని తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంలో మోడీ సభ

### నేడు హైదరాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్, మే 9 (నిఘా న్యూస్):** రేపు ఎల్బీ స్టేడియంలో బీజేపీ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. దీంట్లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఎల్బీ స్టేడియం పరిసరాల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు వెల్లడించారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్ లో బిజెవైఏం జిల్లా అధ్యక్షుడు పవన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి భాజపా అభ్యర్థి ఈటెల రాజేందర్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజిడి వెంకట్ రెడ్డి, శ్రీను, సాయి యాదవ్, కళ్యాణ్, మురారి, పాపిరెడ్డి, శ్రీనివాస్, రాజేష్, సురేందర్, శంకరా చారి, అశోక్, శ్రీశైలం తదితరులు రోడ్ షోలో పాల్గొన్నారు.
*- పీర్జాదిగూడ, మే 9 (నిఘా న్యూస్):*

## మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం

### జిల్లా కలెక్టర్ కు 16 మంది కౌన్సిలర్ల ఫిర్యాదు




**మేడ్చల్, మే 9 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా రెడ్డి పైన 16మంది కౌన్సిలర్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానాన్ని పెట్టారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్స్ వీరమల్ల మానస శ్రావణ్ కుమార్ గుప్తా,రొయ్యపల్లి సరితా మల్లేష్ గౌడ్,జాకట దేవరాజ్ పెంజర్ల స్వామి యాదవ్,రామన్నగారి మణికంఠ గౌడ్, సముద్రం సాయి కుమార్,నడికొప్పు నాగరాజు ముదిరాజ్ (చాపరాజు),బత్తుల శివ కుమార్ యాదవ్,పానుగంటి సుహాసిని,బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్ జంగా హరికృష్ణ యాదవ్,పాలకుర్తి భవాని రాఘవేందర్ గౌడ్,నారెడ్డి కృష్ణవేణి రవీందర్ రెడ్డి,సాటే మాధవి నరేందర్ వంజరి కొడే మహేష్ కురుమ.

## హనుమంతుని తాకిన సూర్య కిరణాలు





**లోకేశ్వరం, మే 9(నిఘా న్యూస్):** అంజన్న చెంతకు సూర్యుడు చేరినట్టు ఉదయపు లేలేత భానుడి కిరణాలు ఆంజనేయ స్వామిని తాకాయి. ఈ అద్భుత దృశ్యం లోకేశ్వరం మండలం గ్రామంలోని కనకాపూర్ హనుమాన్ మందిరంలో గురువారం కనిపించింది. ఉదయాన్నే స్వామి దర్శనానికి వెళ్లిన భక్తులు ఆంజనేయ స్వామి పై సూర్యకిరణాలు పడడాన్ని చూసి పరవశించిపోయారు. ఉదయం నిశ్శబ్దపు వాతావరణంలో చెట్ల కొమ్మలను తాకుతూ సూర్యుని కిరణాలు హనుమంతుని తాకడం భక్తులను కనువిందు చేసింది. ఈ దృశ్యాన్ని చూసిన భక్తులు స్వామివారిని స్మరించుకున్నారు. దీంతో తాము భగవంతుడి కటాక్షం పొందినట్లుగా భక్తులు భావించారు.

### ఈసారి మోదీ వస్తే...

# ఇక ఎన్నికలే ఉండవు



- రాజ్యాంగాన్ని ఎత్తివేసి నియంత పాలన చేస్తాడు
- కార్మిక, వ్యాపారుల సమ్మేళనంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**ఖమ్మం, మే 9 (నిఘా న్యూస్):** ఈ లోకసభ ఎన్నికల్లో పొరపాటున మోదీ గనక మళ్ళీ అధికారంలోకి వస్తే దేశంలో ఇవే చివరి ఎన్నికలు అవుతాయని,రాజ్యాంగాన్ని ఎత్తివేసి ఆయన నియంతలా వ్యవహరిస్తారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురా%శీ% రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ గురువారం మిర్చి మార్కెట్ సమీపంలోని ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్మిక, వ్యాపారుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించడమే పరిరక్షణ మార్గం అన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి దిక్సూచిలా ఉన్న భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి, మనుధర్మ రాజ్యాంగాన్ని తీసుకొస్తారని విమర్శించారు. బీసీ కులగణన చేపట్టి, అన్ని వర్గాల వారికి పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్‌కు వామ పక్షాలు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నాయని, రాష్ట్రంలోనే ఖమ్మం ఎంపీ స్థానం అత్యధిక మెజారిటీ సాధిస్తుందని అన్నారు. దేశ ప్రధాని మోదీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, అరాచక పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. ప్రజలు చూస్తూ ఊరుకోవద్దని అన్నారు. ముస్లింలకు హిందువుల తాళిబొట్లు తీసి ఇస్తారని ప్రచారం చేస్తున్నారని, బ్రహ్మాస్త్రం అయిన మన ఓటు ద్వారా బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చి వేద్దామని పిలుపునిచ్చారు. పిల్లలు ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దక్కట్లేదని, కనీసం సంతాన బాధ్యతలు చూడని మోదీకి మన కష్టాలు ఎలా అర్థమవుతుందని విమర్శించారు. బ్రహ్మాస్త్రం అయిన మన ఓటు ద్వారా బీజేపీ ప్రభుత్వాన్ని కూల్చివేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, తుమ్మల యుగేందర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్పొరేటర్ ఉపేందర్, మాజీ కౌన్సిలర్ బాలగంగాధర్ తిలక్, జానీ మియా, ఎండీ. ముస్తఫా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని మారిస్తే మరో ఉద్యమం

### మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూరు, మే 9 (నిఘా న్యూస్):** మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర్ రావు వికారాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలకు జిల్లా అధికారులు అందుబాటులో ఉండాలనే సదుద్దేశంతో వికారాబాద్ పట్టణ కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే, ఇప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్థం లేకుండా వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని రద్దు చేయించి చేవెళ్ల జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మండిపడ్డారు. తాండూరు పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అధ్యక్షతన విలేకరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ పట్టణ కేంద్రానికి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలనే కోరిక ఈనాటిది కాదని, సుదీర్ఘ కాలంది అనే విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్వార్థం కోసం కొడంగల్ నియోజకవర్గాన్ని మహబూబ్ నగర్ జిల్లాలో కలపడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని చేవెళ్ల జిల్లా కేంద్రంగా మారుస్తే మాత్రం ప్రజలకు మళ్లీ తిరిగి కష్టాలు మొదలవుతాయని, అభివృద్ధిలో జిల్లా 20సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోయినట్లే అని తెలిపారు. జిల్లా అధికారులు అందుబాటులో ఉండరని, ప్రజా సమస్యలు రోజురోజుకు పెరిగిపోతాయని, తద్వారా ప్రజల సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఆనాడు మంత్రిగా ఉన్నప్పుడు వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని జోగులాంబ జోన్లో కలపడం జరిగిందని, తాము తిరగబడి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావుకు విన్నవించుకుంటే చార్మినార్ జోన్ లో ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు కలపడం జరిగిందని వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రాన్ని చేవెళ్ల జిల్లా కేంద్రంగా మార్చే ప్రయత్నాన్ని టిఆర్ఎస్ పార్టీ ఖండిస్తున్నది అన్నారు. ప్రజల సంక్షేమమే టిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని స్పష్టంగా వివరించారు. ప్రజల సంక్షేమం కోసం టిఆర్ఎస్ పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఎంపీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయినా కాసాని జ్ఞానేశ్వర్ ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్రకు అన్యాయం చేసిన బిజేపిని ఓడించండి

### సిపిఎం నాయకులు నంబూరు పిలుపు



**శ్రీకాకుళం/నందిగాం, మే 9 (నిఘా న్యూస్):** ప్రత్యేక హోదా ఇవ్వకుండా,విభజన హామీలను అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రంగా అన్యాయం చేసిన బిజేపికి,దానికి మద్దతు ఇస్తున్న టిడిపి,వైఎస్సార్సీపీకి ఓడించాలని సిపిఎం నాయకులు నంబూరు షణ్ముఖ రావు కోరారు.గురువారం నందిగాం,టెక్కలి మండలాల్లో పలు గ్రామాల్లో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదాను తిరస్కరించింది.విభజన హామీలు అమలు చేయలేదు సరికదా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కు పూనుకుంది, బిజెపి కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక బిల్లులను తీసుకొచ్చిన ప్రతిసారీ పార్లమెంటులో మన రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ కాని తెలుగు దేశం పార్టీ కాని వ్యతిరేకించలేదు. బిజెపి కూటమికి అనుకూలంగా ఉంటు రాష్ట్రంలో అధికారం కోసం అబద్దాలతో ప్రజల ముందుకు వస్తున్నారు. ప్రజలు అర్థం చేసుకొని ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి టెక్కలి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న కిల్లి కృపారాణికి, అలాగే శ్రీకాకుళం జిల్లా పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేస్తున్న పేడాడ పరమేశ్వరరావుకు హస్తం గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని కోరుతూ టెక్కలి నియోజకవర్గ టెక్కలి,నందిగాం మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో నంబూరు షణ్ముఖరావు, కొల్లి యల్లయ్య, పాళిన సాంబమూర్తి,బగాది వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.



కాలి బూడిదైన హరితహారం మొక్కలు



అదే ప్రాంతంలో మళ్లీ మొక్కలు నాటుతున్న అధికారులు

నారాయణపేట నుంచి మక్తల్ కు వెళ్లి రోడ్డుకు ఇరువైపున పెరిగిన హరితహారం మొక్కలు కాలి బూడిది అయినవి. హరితహారం మొక్కలు అదే చోట గురువారం కొత్త హరితహారం మొక్కలను నాటిన ఏపీఓ రవి కుమార్ కొల్లూరు ఫీల్డ్ అసిస్టెంట్ . కాలి బూడిది అయిన చోటున మళ్లీ హరితహారం మొక్క నాటడం జరిగింది. ఎలా కాలినవి అని ఏపీఓను వివరాలు కోరగా కొల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శిని వివరాలు కోరమని ఏపీఓ రవికుమార్ తెలిపారు.
*- నారాయణపేట, మే 9 (నిఘా న్యూస్):*

## దేవాలయ రహస్యములు

### ఎమ్మెల్యే ఎస్‌ఎస్వి రెడ్డికి తెలుగు క్యాలెండర్ అందజేత




**దేవరుప్పుల, మార్చి 9(నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, సీతారాంపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి రచించిన దేవాలయ రహస్యాలు ఉగాది తెలుగు క్యాలెండర్ ను ఇందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉగాదితో మొదలయ్యే క్యాలెండర్ సనాతనమైన క్యాలెండర్ ప్రామాణికమైనదని, అందరూ చైత్రమాసం మొదటి నెల నుండి ప్రారంభమయ్యే క్యాలెండర్ వాడాలని,అలాగే మన పెద్దలు నిర్మించినటువంటి దేవాలయాలు వాటి రహస్యాలు దేవాలయంలో ఉన్నటువంటి విధి విధానాలు గొప్ప ఆధ్యాత్మిక రహస్యాలు క్రోడీకరించి రాసినటువంటి ఇంతవరకు దేవాలయములో ఇంత గొప్ప అర్థము భావము ఉందనీ ఎక్కడ చదవని సనాతన వివరంతో పాటు కొబ్బరికాయ ,హారతి కర్పూరం, పూజ విధానాలను మొత్తం దైవ నిజ భావంతో క్రోడీకరించిన దేవాలయ రహస్యములు గ్రంధాన్ని కొన్నే ఉపేందర్ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి అందజేశారు.

## నేడు 891వ బసవ జయంతి



**పాలకుర్తి, మే 9 (నిఘా న్యూస్):** పాలకుర్తి శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానం పరిసరాలలోని సోమనాథ స్మృతి వనంలో సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో జరిగే 891వ బసవ జయంతిని విజయవంతం చేయాలని సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై బసవేశ్వరుడికి నీరాజనం పలకాలని కోరారు.

## అబద్ధాల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు




### సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావ్

**సంగారెడ్డి, మే 9(నిఘా న్యూస్):** అబద్ధాల కాంగ్రెస్ ప్రజలు నమ్మడం లేదని రాహుల్ గాంధీ ప్రజలు రావడం లేదని సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావ్ అన్నారు. గురువారం సంగారెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులై యినా అరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు.మెదక్ ప్రజలు ఆలోచించి బి అర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డినీ గెలిపించాలని కోరారు.100 కోట్లతో పీవికే ట్రస్ట్ ఏర్పాటు చేసి పేదల ప్రజల కోసమే అన్నారు. యువత కు స్కిల్ డెవలప్ సెంటర్ ఏర్పాటు చేసి ఉద్యోగాలు కల్పిస్తామని గొప్ప మనసు ఆదరించాలని అన్నారు. పూటకో అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ నమ్మరాదన్నారు. కేసీఆర్ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మళ్ళీ కేసీఆర్ రావాలనీ కోరుతున్నారని తెలిపారు. బిజెపి అభ్యర్థి రఘున%శీ%ధన్ రావు తప్పుడు ప్రచారం లో దిట్ట అని దుబ్బాకలో చెల్లని రూపాయి సంగారెడ్డి లో చెల్లదని పేర్కొన్నారు.రాహులో గాంధీ సభలు జనం లేక వెల వెల బోతున్నవని ఎద్దేవా చేశారు. బిజెపి 10 ఏండ్లు అధికారంలో ఉండి నల్లధనం తేలేదని, యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించలేదని అన్నారు. జుటా బిజెపి కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. పేదల సంక్షేమ కోరు వ్యక్తి నిస్వార్థ పరుడు వెంకట్ రామ్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బి అర్ ఎస్ పార్టీ నాయకులు డా.శ్రీహరి బుచ్చి రెడ్డి మాణిక్యం మందుల వరలక్ష్మి కోడూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చందనోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

### వివిధ విభాగాల అధికారుల సమక్షంలో డ్రై రన్



**విశాఖపట్టణం, మే 9 (నిఘా న్యూస్):** సింహాచలం శ్రీ వరహ లక్ష్మీనరసింహ స్వామి వారి చందనోత్సవం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున గురువారం పరిశీలించారు. పోలీస్ కమిషనర్ డా.ఎ.రవి శంకర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, సింహాచలం ఈవో శ్రీనివాస మూర్తి, ఇతర అధికారులతో కలిసి చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏర్పాట్లను సమీక్షించే నిమిత్తం డ్రై రన్ నిర్వహించిన అధికారులు అక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించారు. చందనోత్సవం రోజున ఏయే శాఖల అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోవాలని అనే అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఏర్పరచుకున్నారు. ముందు గా కొండ దిగువున తొలి పావంచ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఇక్కడ వేచి ఉండేందుకు అనువుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి మినీ బస్సు ద్వారా కొండపైకి అధికారులతో పాటు చేరుకున్న కలెక్టర్ అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను చూశారు. క్యూ లైన్లను, బారికేడ్లను, షామియానాలను, తాగునీరు, మజ్జిగ వితరణ కేంద్రాలను పరిశీలించారు. బస్ స్టాప్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్ల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై జీవీఎంసీ, పోలీసు, దేవస్థానం అధికారులకు దిశానిర్దేశం చేశారు. టిక్కెట్లను జాగ్రత్తగా స్కాన్ చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. రూ.300, రూన.1000, రూ.1500 క్యూ లైన్లలో వచ్చే భక్తులకు సూచనలు చేయాలని, ఎవరు ఎలా వెళ్లాలి అనే అంశాలపై తగినన్ని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అనువంశిక ధర్మకర్త దర్శనాలు, తితిదే దేవస్థానం నుంచి పట్టు వస్త్రాలు సమర్పించే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై దేవాదాయ శాఖ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం ప్రధాన ద్వారం గుండా ఆలయంలోకి చేరుకున్న ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. దేవాదాయ, పోలీసు, రెవెన్యూ, జీవీఎంసీ, వైద్యారోగ్య తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com